ప్రజాశక్తి
సోమవారం 11 ఆగస్టు 2025 8 పేజీలు





గుంటూరు పల్నాడు

ప్రయాణికుల మధ్య కుస్తీ తప్పదా?

బస్సులు లేకుండా ఉచిత ప్రయాణానికి అనుమతి - ప్రభుత్వ తీరుపై కార్మికుల్లో పెదవివిరుపులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి గుంటూరు జిల్లాలో చాలినన్ని బస్సులు లేకుండా ఈనెల 15 నుంచి మహిళలకు ఉచిత ప్రయాణానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. చాలా కాలంగా కొత్త బస్సుల్లేవు. ఉన్న బస్సులతో మరమ్మతులు చేసి కాలం వెళ్లదీస్తున్న ఆర్‌టిసికి ఇప్పుడు మహిళా శక్తి పథకం పేరుతో ఉచిత ప్రయాణానికి అనుమతించడం వల్ల ఆర్‌టిసి కార్మికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న బస్సులు సరిపోక ప్రయాణికులు ఇతర వాహనాల్లో ప్రయాణిస్తున్నారు. ఆటోలు, టాటా మ్యాజిక్‌లు ప్రయాణికులన ప్రత్యామ్నాయ రవాణా సాధనాలుగా ఉన్నాయి.

ఉమ్మడి జిల్లాలో దాదాపు 10 ఏళ్ల క్రితం ఆర్టీసీ 1150 బస్సులున్నాయి. వీటి సంఖ్య పెరగకపోగా క్రమంగా తగ్గుతూ వస్తోంది. ప్రస్తుతం 650 వరకు బస్సులుండగా, ప్రైవేటు అద్దె బస్సులు 340 ఉన్నాయి. పెరిగిన జనాభాకు అనుగుణంగా బస్సుల సంఖ్య పెరగకపోగా నానాటికి తగ్గుతున్నాయి. వైసిపి ప్రభుత్వ హయాంలో కొత్త బస్సుల కొనుగోలు నిలిపివేశారు. జిల్లాలో మొత్తం 50 లక్షల జనాభా ఉండగా 25 లక్షల మంది మహిళలు ఉన్నారు. ఉచిత ప్రయాణ పథకం నేపథ్యంలో ఎక్కువ మంది మహిళలు బస్సులను ఆశ్రయిస్తే వీరి మధ్య కుస్తీ పోటీలు తప్పేలా లేవు.

ఉచిత ప్రయాణ పథకం ప్రారంభం సందర్భంగా కొత్తగా త్వరలో 750 బస్సులు



వస్తాయని ఇటీవల గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆర్‌టిసి ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, మేనేజింగ్ డైరక్టర్ ద్వారకాతిరుమలరావు తెలిపారు. మొత్తం 25 జిల్లాలకు కలిపి 750 బస్సులు కొనుగోలు చేస్తే జిల్లాకు కనీసం 30 బస్సులు వస్తాయి. 30 బస్సులను ప్రధాన మార్గాల్లో అంతర్ జిల్లా సర్వీసులుగా నడపటానికి కసరత్తు చేస్తున్నారు. అయితే జిల్లాలో ఇప్పటికే చాలా ప్రాంతాల్లో గ్రామీణ సర్వీసులు కుదించారు. దశల వారీగా రాత్రి వేళ సర్వీసులను రద్దు చేస్తూ వస్తున్నారు. మండల కేంద్రాలకు కూడా రాత్రి 9 గంటల తరువాత సర్వీసులు లేవు. మరో పక్క ప్రస్తుతం ఉన్న 650 బస్సుల్లో చాలా వరకు 15 ఏళ్ల సర్వీసు దాటినవే. వీటిని మరమ్మతులు చేసి కొత్త అలంకరణతో మళ్లీ రోడ్లపైకి తెచ్చేందుకు అధికారులు తుది మెరుగులు దిద్దుతున్నారు. అన్‌కాల్ డ్రైవర్లను అప్పటికప్పుడు పిలిచి బస్సులను నడుపుతున్నారు. లేదా పర్మినెంట్ డ్రైవర్లను డబల్ డ్యూటీ చేయిస్తున్నారు. ఉమ్మడి జిల్లాలోని 12 డిపోల్లో బస్సుల కొరత ఉంది.

పాఠశాల, కళాశాల విద్యార్థుల అవసరాల మేరకు బస్సులు లేక వారు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు కూడా బస్సులు అందుబాటులో లేవు.. ఏ ప్రాంతానికి ఏ బస్సు ఎప్పుడు వస్తుందో...ఎప్పుడు సర్వీసు రద్దు చేస్తారో తెలియని పరిస్థితి నెలకొంది. కనీస సన్నాహక ఏర్పాట్లు చేయకుండా ఉన్న బస్సులతోనే సాధారణ ప్రయాణికుల అవసరాలను పట్టించుకోలేదు. ఉమ్మడి జిల్లాలో మొత్తం 1090 గ్రామ పంచాయతీలు ఉండగా సగానికి పైగా గ్రామాలకు నేరుగా బస్సులు లేవు. మార్గమధ్యలో వచ్చే బస్సుల్లో ఖాళీ ఉంటే ఎక్కడం లేదా ఆటోలు, టాటా మ్యాజిక్‌లను ఆశ్రయించడం దాదాపు 8 ఏళ్లుగా కొనసాగు తోంది. ఆర్‌టిసి నష్టాలను తగ్గించుకునే క్రమంలో చాలా ప్రాంతాలకు సర్వీసులను తగ్గించడం లేదా రద్దుచేసే ప్రక్రియ కొనసాగుతోంది. తగిన అధ్యయనం, మౌలిక సదుపాయాలు, ప్రత్యేక సర్వీసులు ఏర్పాటు చేయని కారణంగా ఇబ్బందులు తప్పేలా లేవు. పండగ రోజుల్లోనే బస్సులు అందుబాటులో లేక ప్రయాణికులు తీవ్రంగా తోపులాటలు, సీటు కోసం కుస్తీ పోటీలు తప్పని పరిస్థితుల్లో ఇకపై పరిస్థితులు ఎలా ఉంటాయో వేచిచూడాలి.



సదస్సులో మాట్లాడుతున్న డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు

నేటికీ స్వాతంత్ర్యం దక్కని ఎస్సీ, ఎస్టీలు

- భూస్వాములు ఉన్నంత వరకూ కుల వివక్ష, పెత్తనం
- బిజెపి పాలిత రాష్ట్రాల్లో అధికంగా దాడులు
- ఫిర్యాదు చేయడానికి వెళ్తే ఎదురు కేసులు
- భూముల కోసం ఆదివాసులపై పవన్ ప్రేమ నటన
- పి4 చెత్త పథకం : డిఎస్ఎంఎం జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు
- కెవిపిఎస్ గుంటూరు జిల్లా ఆరో మహాసభ - నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - మంగళగిరి

దళితులు, గిరిజనులకు నేటికీ స్వాతంత్ర్యం రాలేదని, వారి సమస్యలపై కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) రాజీలేని పోరాటం చేయాలని దళిత్ సోషణ్ ముక్తి మంచ్ (డిఎస్ఎంఎం) జాతీయ కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. స్థానిక టిప్పర్ల బజారులోని ముజఫర్ అహ్మద్ భవనంలో కెవిపిఎస్ గుంటూరు జిల్లా ఆరోవ మహాసభ సందర్భంగా 'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు-సామాజిక న్యాయం' అంశంపై సదస్సుకు జె.నవీన్‌ప్రకాష్ అధ్యక్షత వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ దళిత ఉద్యమానికి గుంటూరు జిల్లా పెట్టిని కోటని, స్వాతంత్రానికి పూర్వమే ఈ జిల్లాలో అంటరానితనానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నడిచాయని గుర్తు చేశారు. భారతదేశంలో కుల వివక్షను 2లో



సాగర్‌కు మళ్లీ నీటి ఉధృతి

పూర్తిస్థాయిలో నిల్వ - 8 గేట్ల ద్వారా దిగువకు నీరు విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

కృష్ణానది పరివాహక ప్రాంతాల్లో ఎడతెరిపిలేని వానల కారణంగా వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఎగువనున్న ప్రాజెక్టులు ఇప్పటికే నిండి ఉండటంతో వచ్చిన నీటిని వచ్చినట్లు దిగువకు విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జున సాగర్‌కు భారీగా నీరు వచ్చిచేరుతోంది. ఈ క్రమంలో ఆదివారం సాగర్ 8 క్రస్ట్ గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 64,800 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. గత వారం ఆదివారం వరద తగ్గుముఖం పట్టడంతో గేట్లను మూసివేశారు. జూరాల ప్రాజెక్టుల ద్వారా 1,97,188 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తుండగా కుడి, ఎడమగట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి చేపడుతూ 65,842 క్యూసెక్కుల నీరు దిగువనున్న నాగార్జునసాగర్ జలాశయానికి విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ డ్యామ్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా అదేమొత్తంలో నీరుంది. డ్యామ్ పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టిఎంసిలు నిల్వ ఉంది. ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా విద్యుత్ ఉత్పత్తి 2లో

మల్చింగ్ సాగు ఎంతో మేలు..!

- ఉద్యాన పంటల సాగులో కొత్త విధానం
- హెక్టారుకు రూ.20 వేల ప్రోత్సాహం

4లో

పేదల అవసరాలపై సర్వే!

8లో

- వేగంగా మార్గదర్శకుల ఎంపిక - బంగారు కుటుంబాలతో అనుసంధానం
- ప్రజాశక్తితో జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖాధికారి శేషశ్రీ

వరికపూడిసెలే ఏకైక పరిష్కారం

- పనులను సత్వరం ప్రారంభించాలి
- పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత
- కాంట్రాక్టు కార్మికులకు అరకొర జీతాలు, వేధింపులు
- తీవ్ర సమస్యగా ఉపాధి లేమి - పత్తి, మిర్చి రైతులకు నష్టం
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - మాచర్ల



మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

పల్నాడు ప్రాంత ప్రజల చిరకాల కోరికైన వరికపూడిసెల ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ డిమాండ్ చేశారు. మాచర్లకు ఆదివారం వచ్చిన ఆయన స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. పల్నాడు ప్రాంతంలో తీవ్ర కరువు పీడిత ప్రాంతాలైన ఐదు మండలాలకు తాగు, సాగు నీటి సమస్య తీరాలంటే వరికెపూడిసెల ఎత్తిపోతల పథకమొక్కటే పరిష్కారమన్నారు. దీనికి ముగ్గురు సిఎంలు శంకుస్థాపన చేసినా పనులు మాత్రం ప్రారంభం కాలేదన్నారు. గత ప్రభుత్వంలో అటవీ శాఖ అనుమతులు వస్తే ఆ శాఖకు చెల్లించాల్సిన డబ్బులు చెల్లించకుండానే పనులు ప్రారంభిస్తున్నట్లు శిలాఫలకం వేశారని, ప్రస్తుత 2లో

సాగర్‌కు మళ్లీ నీటి ఉధృతి

(మొదటి పేజీ తరువాయి)

చేపడుతూ 29,070 క్యూసెక్కుల నీటిని, కుడి కాల్వ ద్వారా 6465 క్యూసెక్కులను, ఎడమ కాల్వద్వారా 7518 క్యూసెక్కులను, ఎస్ఎల్‌బిసి ద్వారా 1800 క్యూసెక్కులను, లోలెవల్ కెనాల్ ద్వారా 300 క్యూసెక్కులను, మొత్తం రిజర్వాయర్ నుండి 1,09,952 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నుంచి పులిచింతలకు 50 వేల క్యూసెక్కుల నీరు వస్తుండగా పులిచింతల, ప్రకాశం బ్యారేజి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో కలిపి మొత్తం 67,844 క్యూసెక్కులు వస్తోంది. దీంతో ప్రకాశం బ్యారేజి నుంచి 67,844 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు.



వర్గీకరణ ఆర్డినెన్స్ రద్దు కోసం చలోఢిల్లీ

ప్రజాశక్తి - విజయపురిసౌత్

మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్ గారి అధ్యక్షతన మాచర్ల మండలం విజయపురిసౌత్ హరిత రిసార్ట్‌లో హలో మాల–చలో ఢిల్లీ కరపత్రాన్ని ఆదివారం ఆవిష్కరించారు. జాన్‌పాల్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం దేశంలో కుల గణన జరగాలని, ఆంధ్రప్రదేశ్లో మాలల జనాభా ఎంతో లెక్క తేల్చాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అంశాలపై ఈనెల 19, 20, 21 తేదీల్లో ఢిల్లీలో ఆందోళనలు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చింత మళ్ల శ్రీనివాసరావు, పగిడిపల్లి విజయ్, చింతమళ్ల చెన్నయ్య, రుద్రపాటి ధనుంజయ్‌రావు, కలుకూరి నాగేంద్రబాబు, జక్కి ప్రేమ్‌కుమార్, చింతమళ్ల యాకోబు పాల్గొన్నారు.



'వర్ణం' కవితా సంపుటి ఆవిష్కరణ

ప్రజాశక్తి–విజయవాడ

సీనియర్ జర్నలిస్ట్ బోణం గణేష్ రచించిన తొలి పుస్తకం వర్ణం కవితా సంపుటి ఆవిష్కరణ ఆదివారం బుక్ ఫెస్టివల్ సొసైటీ భవనంలో జరిగింది. ఆర్ట్ ఫౌండేషన్, త్రివర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్రివర్ణోత్సవం పేరుతో నిర్వహించిన జాతీయ కవితా మహోత్సవం–5 వేడుకల్లో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పొట్లూరి హరికృష్ణ, అమరావతి ఫౌండేషన్ వ్యవస్థాపకులు బెల్లంకొండ విజయలక్ష్మి, సాహిత్యపోషకులు గోళ్ల నారాయణ, కార్యవర్గం లహరీ మహేందర్ గౌడ్, నందివాడ చిన్నాదేవి, దేశ వ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి వచ్చిన రచయితలు, కవులు పాల్గొన్నారు. సామాజిక అంశాలనే ఇతివృత్తంగా తీసుకుని గణేష్ రాసిన కవితలను వారంతా కొనియాడారు. సమాజహితం కోసం రాసిన కవితలు ఓ అధ్యాయంగానూ, స్వఅనుభవ రచనలు మరో అధ్యాయంగానూ మలచి రెండు అధ్యాయాలుగా ఈ వర్ణం పుస్తకం రూపుదిద్దుకుందన్నారు. ఇంతటి స్ఫూర్తిదాయక పుస్తకాన్ని రచించిన గణేష్‌ను నిర్వాహకులు శాలువ, మెమెంటో, ధ్రువపత్రంతో ఘనంగా సత్కరించారు.



కెవిపిఎస్ గుంటూరు జిల్లా మహాసభలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి, హాజరైన ప్రతినిధులు

నేటికీ స్వాతంత్ర్యం దక్కని ఎస్సీ, ఎస్టీలు

(మొదటి పేజీ తరువాయి)

చూసి ప్రపంచ దేశాలు నవ్వుతున్నాయని, భూస్వామి పెత్తనం ఉన్నంత వరకు కుల వివక్షత ఉంటుందని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో అసమానతలు, దళితులపై దాడులు ఎక్కువగా జరుగుతున్నాయని, దళిత కుక్కలు కూడా దాడులు గురవుతున్నాయని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ఉన్నా అమలులో పాలకుల నిర్లక్ష్యం వల్ల న్యాయం జరగడం లేదని విమర్శించారు. చుండూరులో దళితులపై దాడుల ఘటనపై శిక్షలు పడలేదని, శ్రీకాకుళం జిల్లాలో 20 ఏళ్ల క్రితం జరిగిన ఘటనలోనూ ఇంకా శిక్షలు పడలేదని అన్నారు. దాడులు జరిగినప్పుడు ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారిపైనే కేసులు నమోదు చేస్తున్నారని విమర్శించారు. అట్రాసిటీ కేసులు అనేకం పెండింగ్‌లో ఉన్నాయన్నారు. కులాలను, ఉప కులాల మధ్య పెత్తందారులు వివాదాలు పెట్టి చీలుస్తున్నారని అన్నారు. గిరిజనులకు పవన్ కళ్యాణ్ ఇటీవల మామిడికాయలు పంపించడం, ఇతర కార్యక్రమాలు చేసి వారి మెప్పు పొందుతున్నట్టు నటించడం ద్వారా ఆదివాసి గిరిజన ప్రజలను పవన్ కళ్యాణ్ మోసం చేస్తున్నారని, కార్పొరేట్ కంపెనీలకు భూములను స్వాధీనం చేయడానికి ఇవన్నీ చేస్తున్నారని విమర్శించారు. పి4 అనే చెత్తపథకం పేరుతో బంగారు కుటుంబాలు చేస్తామని కూటమి ప్రభుత్వం చెబుతున్న మాటలకు అర్థం లేదన్నారు. ఆర్థికంగా అభ్యున్నతి సాధించ నీయకుండా దయాదాక్షిణ్యాలపై ఆధార పడేలా చేయడం సరికాదన్నారు. సాగు భూములివ్వాలని, ఉపాధి కల్పిం చాలని, కనీస వేతనాలు అమలు చేయాలని, తద్వారానే ఆర్థికాభివృద్ధి సాధిస్తారని, ఆత్మగౌరవంగా బతుకుతారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ సర్పంచ్‌లు అవమానాలకు గురైతే వారి పక్షాన కెవిపిఎస్ పోరాడిందని గుర్తు చేశారు.

రిటైర్డ్ ఐఎఎస్ అధికారి శామ్యూల్ ఆనందకుమార్ మాట్లాడుతూ కుల రహిత సమాజం కొరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఉంటే సామాజిక న్యాయం వస్తుందన్నారు. దళితులకు రాజ్యాంగం ద్వారా రాజకీయ సమానత్వాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చారని, అదే ఓటు హక్కు అని, అయితే దాన్నికూడా ఇప్పుడు పాలక పార్టీలు దొంగిలిస్తున్నట్లుగా వార్తలు వస్తున్నాయని అన్నారు. రాజకీయ న్యాయం జరగాలంటే మంచి ప్రభుత్వాలను ఎన్నుకోవాలని, ఓటును అమ్ముకోవద్దని సూచించారు. మంచి ప్రభుత్వాలు ఎన్నికైతే నాణ్యమైన విద్యను, వైద్యాన్ని ప్రజలకు ఉచితంగా ఇస్తారని చెప్పారు. కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పాలనలో దళిత, గిరిజనులపై దాడులు పెరిగిపోతున్నాయని, ఉత్తర్‌ప్రదేశ్‌లో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3.44 లక్షల అఘాయిత్యాలు జరిగాయని విమర్శించారు. కెవిపిఎస్ పోరాడి సాధించిన విజయాలను గుర్తు చేశారు. సబ్‌ప్లాన్ కోసం మళ్లీ పోరాడతామన్నారు.

15 మందితో నూతన కమిటీ

అనంతరం 15 మందితో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా వై.కమలాకర్, కార్యదర్శిగా జె.నవీన్‌ప్రకాష్, ఉపాధ్యక్షులుగా బి.వెంకటేశ్వర్లు, జి.లూథర్‌పాల్, సహాయ కార్యదర్శులుగా ఎస్.దుర్గారావు, కె.రమేష్ ఎన్నికయ్యారు. తొలుత కెవిపిఎస్ పతాకాన్ని మాల్యాద్రి ఆవిష్కరించారు. ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గేయాలను ఆలపించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి వై.నేతాజి పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన చేసిన కళాకారులతో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ తదితరులు



బెరంపార్కులో జరిగిన నృత్య పోటీల్లో నృత్యం చేస్తున్న యువతులు

కృష్ణమ్మ తీరాన కళా నృత్యాలు

పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

నగర చిన్నారులు, యువతలో ఉన్న ప్రతిభను వెలికితీసి, గుర్తించి.. భావితరాలకు కళా సంపదను వారసత్వంగా అందించేందుకు విజయవాడ గాట్ టాలెంట్ పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. గత ఆదివారం మొదటి కేటగిరీలో ఆరేళ్లలోపు చిన్నారుల నృత్య పోటీలు జరగ్గా.. ఈ ఆదివారం హరిత బెరంపార్కులో రెండో కేటగిరీలో ఏడు నుంచి పదేళ్ల వరకు చిన్నారుల నృత్య ప్రదర్శనలు ఉల్లాసంగా జరిగాయి. ఈసందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ విజయవాడ అంటేనే కళలకు నిలయమన్నారు. ఈ కళా సంపద కనుమరుగు కాకుండా ఉండేందుకు, చిన్నారులు, యువతను ప్రోత్సహించేందుకు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నేటి ఆధునిక జీవనశైలిలో ఎదురయ్యే ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు, వారంలో ఆరురోజుల పాటు అలసిన మనసుల్లో కొత్త ఉత్తేజం నింపేందుకు ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న ఈ పోటీలు దోహదం చేస్తున్నాయన్నారు. ఈ చొరవ మున్ముందు కూడా కొనసాగుతుందని కలెక్టర్ లక్ష్మీశ వెల్లడించారు.

సామాజిక చైతన్యానికీ మార్గం

కళా ప్రదర్శనల ద్వారా ప్రజల్లో వివిధ అంశాలపై సామాజిక చైతన్యం తీసుకొచ్చేందుకూ వీలవుతుందని కలెక్టర్ అన్నారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణహిత మార్గాలు వంటివాటిపై ఈ ప్రదర్శనల ద్వారా అవగాహన పెంపొందిస్తున్నట్లు తెలిపారు. సుసంపన్న, ఆరోగ్య, ఆనంద ఆంధ్ర సాకారానికి పర్యావరణ పరిరక్షణ కీలకమన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగానికి చెక్ పెట్టి.. స్వచ్ఛతా మార్గంలో ప్రజలు పయనించేలా ప్రోత్సహిస్తున్నట్లు వివరించారు. నవ్య రాజధాని అమరావతికి గేట్‌వే అయిన విజయవాడను అన్ని విధాలా అభివద్ధి చేసేందుకు, రోల్ మోడల్‌గా నిలిపేందుకు జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ.. వివిధ భాగస్వామ్య పక్షాల సహాయంతో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. పర్యాటకంగా కూడా అభివద్ధి సాధించేందుకు వినూత్నకార్యక్రమాలను కొనసాగించనున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. వచ్చే ఆదివారం 11–15 ఏళ్ల కేటగిరీలో నత్య పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వరికపూడిసెలే ఏకైక పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం అటవీ శాఖకు నిధులు చెల్లించినా ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు కేటాయించలేదని విమర్శించారు. విద్యాపరంగా వెనుకబడిన మాచర్ల ప్రాంతంలోని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత నెలకొందని, ఇక్కడ పనిచేసిన వారిలో చాలామంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లిపోయారని, వేరే ప్రాంతాల నుంచి ఈ ప్రాంతాలకు రారని, కొత్త నియామకాలలో వచ్చినా ఎక్కువ రోజులు ఉండరని అన్నారు. పేదలకు విద్యను దూరం చేస్తున్న ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. తల వాకిట నాగార్జున సాగర్ రిజర్వాయర్ ఉన్న మాచర్ల నియోజకవర్గంలో తాగునీరు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని, ఈ సమస్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. ఎప్పుడో పెట్టిన ఒక్క సిమెంట్ ఫ్యాక్టరీ తప్ప ఈ ప్రాంతంలో పరిశ్రమలేమీ లేవని, ఉపాధి సమస్య తీవ్రంగా వేధిస్తోందని అన్నారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు అరకొర వేతనాలే ఇస్తున్నారని, పైగా రాజకీయ ఒత్తిళ్లతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని చెప్పారు. వేధింపులు మానుకుని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పల్నాడు ప్రాంతంలో పత్తి, మిర్చి పంటలు ఎక్కువగా వేస్తుంటారని, ఈ ఏడాది ముందస్తుగా వేసిన పత్తి వర్షాభావ పరిస్థితుల వల్ల ఎండిపోయిందని, చాలా గ్రామాల్లో బోర్లు అడుగంటి పంట నష్టం వాటిల్లిందని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే అంచనాలను వేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, ప్రత్యామ్నాయ పంటలకు తగు సహకారం అందించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎస్.ఆంజనేయులు నాయక్, బి.మహేష్, వై.సురేష్, వెంకటరత్నం, వి.వెంకట్రావు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న పెమ్మసాని

రేవేంద్రపాడు వద్ద వృద్ధుడిని ఢీకొన్న లారీ

ప్రాణాపాయస్థితిలో ఉండగా తన కారులో ఆసుపత్రికి తరలించిన కేంద్ర సహాయ మంత్రి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మానవత్వాన్ని చాటుకున్నారు. లారీ ఢీకొని నుజ్జు నుజ్జు అయిన చేతికి కట్టు కట్టి, ప్రాణాపాయ స్థితిలో ఆ వద్ధుడిని ఆయన తన కారులో ఆసుపత్రికి తరలించారు. వివరాలిలా ఉన్నాయి. తెనాలి పర్యటన ముగించుకుని రేవేంద్రపాడు మీదుగా విజయవాడ వెళ్తున్న పెమ్మసాని రోడ్డు పక్కన అచేతనంగా పడి ఉన్న వద్ధుడిని గుర్తించారు. వెంటనే కారు దిగి ప్రాణాపాయస్థితిలో ఉన్న వద్ధుడి వద్దకు వెళ్లిన ఆయన ఘటన వివరాలను స్థానికుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. చిన్న వడ్లపూడికి చెందిన వెళ్ళా వెంకటేశ్వరరావు అనే వద్ధుడు మోపెడ్ పై వెళ్తుండగా ఒక లారీ ఢీకొట్టటంతో అతని చేయి బాగా దెబ్బతిన్నదని, తీవ్రమైన గాయాలు కూడా అయ్యాయని స్థానికులు తెలియజేశారు. దీంతో గాయపడ్డ వద్ధుడి చేతి నుంచి రక్తం వధాగా పోకుండా పరిశీలించిన పెమ్మసాని కట్టు కట్టారు. అనంతరం కాన్వాయ్ లోని వాహనంలో ఆ వద్ధుడిని ఆయనే స్వయంగా ఎక్కించి చికిత్స నిమిత్తం ఆసుపత్రికి పంపారు. రహదారులపై ముఖ్యంగా జాతీయ రహదారులపై ప్రయాణాలు సాగిస్తున్నప్పుడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వాహనాల పక్కన ప్రయాణించాల్సి వస్తున్నప్పుడు మరింత జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఎవరైనా రోడ్డు ప్రమాదాలకు గురైన సమయంలో స్థానికులు వెంటనే స్పందించి సంబంధిత ఆసుపత్రులకు లేదా ప్రభుత్వ అధికారులకు సమాచారం అందిస్తే ప్రాణాపాయస్థితిని తప్పించే అవకాశం ఉందని సూచించారు.



దేశంలో, రాష్ట్రంలో మోసపూరిత పాలన

బిఎస్‌పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుష్పరాజ్

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రానున్న సంస్థాగత ఎన్నికల్లో వైసిపి, టిడిపి పార్టీలకు దీటుగా ఫలితాన్నిచ్చే విధంగా సమాయత్తమౌతున్నట్లు బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బచ్చలకూర పుష్పరాజ్ అన్నారు. స్థానిక వహాబ్ చౌక్ టివిఆర్ కళ్యాణమండపంలో ఆదివారం నిర్వహించిన బిఎస్పి నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో పుష్పరాజ్, కార్యదర్శి పెగ్గం ప్రసాదరావు ముఖ్య అతిధిలుగా పాల్గొన్నారు. తొలుత పార్టీ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సుబ్బారావు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో నాయకులకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సమీక్ష సమావేశంలో నియోజకవర్గ పరిధిలో ముఖ్య నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు. అనంతరం పుష్పరాజ్ మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ ఆదేశాలతో పార్టీ పరిశీలకులు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గపు సమీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రానున్న సంస్థాగత ఎన్నికల్లో బిఎస్పిని బలపరుస్తూ నియోజకవర్గ కమిటీలతోపాటు జిల్లా నూతన కమిటీలు వేయనున్నట్లు తెలిపారు. దేశంలో, రాష్ట్రంలో మోసపూరితమైన పాలన జరుగుతుందని మెజారిటీ ప్రజలు, పేదలతోపాటు ఎస్సి, ఎస్టి, బిసిలకు దక్కాల్సిన అధికారపగ్గాలు, ప్రతిఫలాలు దక్కట్లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రానున్న సంస్థాగత ఎన్నికల్లో వైసిపి, టిడిపి పార్టీలకు దీటుగా ఫలితాన్నిచ్చే విధంగా బహుజన సమాజ్ పార్టి కార్యవర్గాన్ని సమాయత్తపరుస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా బిసి లు ఎదుర్కొంటున్న సమస్యలపై సెప్టెంబర్ 11న అన్నిజిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ధర్నా చేయాలని, అలాగే ఎస్సీలపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ విజయవాడలో సెప్టెంబర్ 24న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా బిఎస్పి పార్టీ అడ్వైజర్ తెనాలి ప్రకాష్, కోశాధికారి సాంబశివరావు, తెనాలి నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి కారుమంచి సునీల్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పుష్పరాజ్

స్నేహితుల మధ్య వివాదం
కత్తిపోట్లకు దారి తీసిన వైనం

ప్రజాశక్తి - దుగ్గిరాల

మండలంలోని పెద్దపాలెం గ్రామంలో స్నేహితుల మధ్య చోటు చేసుకున్న చిన్న గొడవ చివరకు కత్తిపోట్లకు దారి తీసినది. సేకరించిన వివరాల ప్రకారం పెద్దపాలెం గ్రామానికి చెందిన జముడు గాని కోటేశ్వరరావు అలియాస్ సత్తిపండును చినపాలెం గ్రామానికి చెందిన నల్లగొర్ల సాయి తేజ కత్తితో పొడిచాడు. ఈ సంఘటన పెద్దపాలెం గ్రామంలో ఆదివారం జరిగినది. క్షతగాత్రుడిని తెనాలి వైద్యశాలకు తరలించి అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం గుంటూరు వైద్యశాలకు తరలించారు.

మెగా కంటి వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఫిరంగిపురం

ఫిరంగిపురం మండల టిడిపి కార్యాలయంలో ఆదివారం మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విజయవాడ ఫైజానా హాస్పిటల్స్, ఆప్టికల్ స్వాజన్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో స్థానిక ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి కళ్లజోడులు అందజేశారు. ఈ సందర్భంగా మండల టిడిపి అధ్యక్షుడు మండవ చిన్న నరసింహారావు మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడంలో పార్టీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. కార్యక్రమంలో కటికల అప్పారావు, పసల బాబు, మానుకొండ శ్రీనివాస్‌రావు, పున్నారెడ్డి, బండ్లమూడి రమేష్, ఆరే దీపక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దుగ్గిరాల వ్యవసాయ పరపతి సంఘం డైరెక్టర్‌గా పఠాన్ జున్నుఖాన్



ప్రజాశక్తి దుగ్గిరాల

మండల పరిధిలోని మూడు సహకార వ్యవసాయ పరపతి సంఘాల అధ్యక్షులు మరియు డైరెక్టర్లను నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. దుగ్గిరాల పరపతి సంఘం అధ్యక్షుడిగా పాటిబండ్ల హరిప్రసాద్ డైరెక్టర్లుగా రేవేంద్రపాడు గ్రామానికి చెందిన నూతక్కి విజయరావు మరియు స్థానిక అలీ నగర్ కు చెందిన పటాన్ జున్నుఖాన్ నియమితులయ్యారు. పెనుమూలి పరపతి సంఘం అధ్యక్షులుగా తొలిచూరి శంకర్రావు డైరెక్టర్‌గా దున్న జోజి బాబు షేక్ మౌలాలీ, ఈమని పరపతి సంఘం అధ్యక్షులుగా కొమ్మూరి బుల్లయ్య డైరెక్టర్లుగా గోపిశెట్టి శ్రీనివాసరావు తాడి బోయిన శ్రీనివాసరావులను నియమిస్తూ నియామక పత్రాలు అందినట్లు తెలిపారు.



ప్రాణం తీసిన ఈత సరదా

ప్రజాశక్తి-తాడేపల్లి

విజయవాడ వాంబే కాలనీకి చెందిన కొంత మంది యువకులు ఉండవల్లి సెంటర్‌కు వచ్చారు. స్థానిక వైన్ షాప్ లో మద్యం కొనుగోలు చేశారు. మద్యం సేవించడానికి పోల్కంపాడు వద్ద గల గుంటూరు ఛానల్ హెడ్ రెగ్యులేటర్ దగ్గరకు వెళ్లారు. పూటుగా మద్యం సేవించారు. మద్యం సేవించి ఈత సరదాతో ముగ్గురు యువకులు కాలువలోకి దిగారు. వారిలో జంపన భవాని శంకర్ అనే వ్యక్తి గల్లంతు అయ్యాడు. సమాచారం అందటంతో ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది తాడేపల్లి పోలీసులు. గల్లంతైన యువకుని కోసం స్థానిక గజ ఈతగాళ్ల తో గుంటూరు కెనాల్‌లో వెతికిస్తున్నట్లు ఎస్ఐ ఖాజావలి తెలిపారు.

ముప్పాళ్లలో యువకుడు మృతి

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సరదగా ఈతకు దిగి యువకుడు మృతిచెందిన ఘటన మండల కేంద్రంలోని ముప్పాళ్ల గ్రామంలోని పెదనందిపాడు బ్రాంచి కెనాల్ వద్ద ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు, స్తానికులు తెలిపిన వివరాల ప్రకారం అచ్చంపేట మండలం, వేల్పూరు గ్రామానికి చెందిన వడ్డవల్లి నరేంద్ర, చిలకా సాగర్(25) ఇరువురు బంధువులు. వీరి స్వగ్రామం వేల్పూరు గ్రామం అయిన వడ్డవల్లి. నరేంద్ర మండలంలోని మాదల గ్రామంలో నివాసం ఉంటుండగా చిలకా సాగర్ చిలకలూరి పేటలో ఒక్కడే ఉంటూ ఆటో టాక్సీ నడుపుకుంటున్నాడు. ఈ క్రమంలో ఆదివారం వడ్డవల్లి నరేంద్రకు మార్టూరు గ్రామంలో డబ్బులు రావాల్సి ఉండగా మార్టూరు వెళ్లి తిరిగి వస్తూ మార్గం మధ్యలో చిలకలూరిపేట లో చిలకా సాగర్‌ను ద్విచక్రవాహనంపై ఎక్కించుకుని స్వగ్రామానికి వెళ్ళేందుకు వస్తుండగా ముప్పాళ్ల వద్ద గల పెదనందిపాడు బ్రాంచి కెనాల్ వద్ద సిగరెట్లు తీసుకునేందుకు కాలువ దగ్గరే ఉన్న దుకాణాల వద్ద నరేంద్ర ద్విచక్రవాహనాన్ని ఆపాడు. ఆపగా చిలకా సాగర్ సరదాగా ఈత కొట్టేందుకు కాలువలోకి దిగాడు. ఈత కొడుతూ కాలువలో గల్లంతై మృతిచెందాడు. ఘటనస్థలిని ఎస్ఐ సోమేశ్వరరావు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుండ్లపాడులో ఘర్షణ
వైసిపి నాయకునిపై దాడి

ప్రజాశక్తి - మాచర్ల

వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలో జంట హత్యల విషయం మరవక ముందే మళ్లీ పాత కక్షలు పురి విప్పాయి. టిడిపికి చెందిన వాళ్లు వైసిపి నాయకుడి పై దాడి చేశారు. రాళ్లు తీసుకుని కాళ్లపై వేయడంతో కాలు విరిగింది. వైసీపీకి చెందిన ఉప్పుతోళ్ల నాగులు ఎన్నికల ఫలితాల అనంతరం కొన్నాళ్లు వేరే గ్రామంలో తలదాచుకొని, తనను ఎవరూ ఏమంటారు లే అని ఊర్లోనే ఉంటున్నాడు. కృష్ణా నది ఒడ్డున మైసమ్మ గుడి దగ్గర బంధువులు జాతర చేస్తుండడంతో ద్విచక్ర వాహనంపై బంధువులతో కలిసి అక్కడికి వెళ్లి వస్తుండగా మార్గమధ్యంలో దాడి చేశారని నాగులు తెలిపాడు. గొట్టిపాళ్ల గ్రామ సమీపంలో టిడిపి నాయకులు బండి అడ్డుగా పెట్టి ద్విచక్ర వాహనాన్ని ఆపి బండిపై వెనకగా కూర్చున్న నన్ను కింద పడవేసి మిగతా వాళ్ళని వెళ్లిపొమ్మని అతనిపై దాడి చేశారని తెలిపాడు. బాధితుడి కథనం ప్రకారం మధు,సైదారావు, వరప్రసాద్ లు తనతో పాటే అక్కడికి దేవర దగ్గరికి వచ్చారని మాకంటే ముందు వచ్చి నా కోసం కాపు కాసారని తెలిపాడు. బాధితుడిని మాచర్ల ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చేయించ కోసం నరసరావుపేటకు తరలించారు. వెల్దుర్తి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



శ్రీదత్త హాస్పిటల్‌లో అత్యాధునిక హై రిజల్యూషన్ సీటీస్కాన్ ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట పట్టణం ప్రకాష్ నగర్‌లోని శ్రీదత్త సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అత్యాధునిక హైరిజల్యూషన్ సీటీ స్కాన్ సెంటర్‌ను ఎంపి లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సెంటర్ పల్నాడు జిల్లా వైద్య రంగంలో సరికొత్త సాంకేతికతకు మైలురాయిగా నిలుస్తుందన్నారు. శ్రీదత్త హాస్పిటల్ రాష్ట్రంలోని కార్పొరేట్ హాస్పిటల్ రంగంలో మొదటిసారిగా అబాట్ సంస్థ అభివృద్ధి చేసిన ఏఐ ఆధారిత ఆప్టిస్ నెక్స్ట్ ఇమేజింగ్ సిస్టమ్‌ను అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. ఈ సిస్టమ్‌లోని అల్జియన్ సాఫ్ట్‌వేర్ కృత్రిమ మేధస్సును ఉపయోగించి గుండె రక్తనాళాల్లోని గాయాల డేటాను విశ్లేషిస్తుందని, దీని ద్వారా వైద్యులు వేగవంతమైన, కచ్చితమైన నిర్ణయాలు తీసుకోవడం సాధ్యమవుతుందని వివరించారు. ఇది స్టెంట్ పరిమాణం, విస్తరణను నిర్ధారించడంలో సహాయపడుతుందని, తద్వారా థ్రాంబోసిస్ (రక్తం గడ్డకట్టడం), గుండెపోటు మరణ ప్రమాదాన్ని గణనీయంగా తగ్గిస్తుందని తెలిపారు. ఈ అత్యాధునిక సాంకేతికతను ప్రవేశపెట్టడం ద్వారా స్థానికులకు అత్యుత్తమ వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చిందన్నారు. కార్యక్రమంలో హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణకాంత్, డాక్టర్ గార్లపాటి జ్ఞానేశ్వరి, టిడిపి నాయకులు కపలవాయి విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా, ప్రముఖ వైద్యులు పాల్గొన్నారు.

అనధికార లే అవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణపై ఉన్నతాధికారి సమీక్ష

ప్రజాశక్తి - మాచర్ల

ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులకు, సిబ్బందికి డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఆర్‌జె.విద్యులత సూచించారు. స్థానిక పురపాలక సంఘ కార్యాలయంలో ఆదివారం జరిగిన పట్టణ అనధికార లేఅవుట్, ప్లాట్ల క్రమబద్ధీకరణ స్కీం సమీక్షా సమావేశానికి విద్యులత హాజరయ్యారు. పట్టణ పరిధిలోని అనధికార లేఅవుట్లు, ప్లాట్ల వివరాలు సేకరించాలని, ప్రభుత్వం కల్పిస్తున్న స్కీం వివరాలు ప్రజలకు తెలపాలని చెప్పారు. మాచర్ల పురపాలక సంఘ పరిధిలోని అన్ని అనధికార లేఅవుట్‌లను, ప్లాట్‌లను క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. ఈ ఏడాది జూన్ 30 నాటికి అనధికార లేఅవుట్ ప్లాట్‌లలో కనీసం ఒక్క ప్లాట్ అయిన రిజిస్ట్రేషన్ అయి ఉన్న అనధికార ప్లాట్‌లను రెగ్యులరైజ్ చేసి, చట్టబద్ధత కల్పించటానికి ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు చెప్పారు. రెగ్యూలరేషన్ ఫీజు, 50 శాతం ఓపెన్ స్పేస్ ఫీజు రాయితీతోనే ప్లాట్స్‌ను సబ్ రిజిష్టర్ విలువ ఆధారంగా క్రమబద్ధీకరణ చేస్తారని వివరించారు. జీవో జారీ చేయబడిన తేదీ నుండి 45 రోజులలో ప్లాట్ రెగ్యులరైజేషన్ చేయించుకుంటే పీనలైజేషన్ ఛార్జీలో 10 శాతం రాయితీ, 45 రోజుల నుండి 90 రోజులలో అయితే 5 శాతం రాయితీని ఉంటుందన్నారు. పెండింగ్‌లో వున్న ఎల్ఆర్ఎస్ స్కీమ్ అప్లికేషన్లు కూడా ఈ స్కీం నందు ధరఖాస్తుల పరిశీలన చేపట్టామన్నారు. కమిషనర్ డి.వేణుబాబు మాట్లాడుతూ ప్లాట్ యజమానులు, లేఅవుట్ దారులు ప్రభుత్వం కల్పిస్తున్న ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

మల్చింగ్ సాగు ఎంతో మేలు..!



మాచర్ల మండలం కొత్తపాలెంలో మల్చింగ్ సాగు విధానంలో సాగవుతున్న బొప్పాయి



రొంపిచర్ల మండలం అన్నవరంలో మల్చింగ్ విధానంలో సాగవుతున్న బొప్పాయి

- ఉద్యాన పంటల సాగులో కొత్త విధానం
- రైతులను ప్రోత్సహించేందుకు హెక్టారుకు రూ.20 వేల ప్రోత్సాహం
- తెగుళ్లు, కలుపును నియంత్రిస్తుందంటున్న అధికారులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఉద్యాన పంటలైన కూరగాయలు, పండ్లు, పూల తోటలను మల్చింగ్ విధానంలో సాగు చేస్తున్న రైతులు మంచి ఫలితాలు సాధిస్తున్నారు. మల్చింగ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం హెక్టారు (రెండున్న ఎకరాలు)కు రూ.20 వేలు రాయితీ ఇస్తుండడంతో రైతుల్లోనూ ఆసక్తి పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. పంట సాగు చేసిన తర్వాత మొక్కల చుట్టూ వేరు భాగాన్ని కప్పి ఉంచడాన్ని మల్చింగ్ అంటారు. బిందు సేద్యం విధానంలో మల్చింగ్ ద్వారా పంటలు సాగు చేస్తూ రైతులు మంచి దిగుబడులు సాధిస్తున్నారు. ఈ పద్ధతిలో పల్నాడు జిల్లాలో కూరగాయలు, పూలు, పండ్ల తోటలు 122.5 ఎకరాల్లో సాగవుతున్నాయి. అయితే ఉద్యాన పంటలలో రాయితీలు వివరాలు రైతులకు గ్రామ స్థాయి నుండి క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించడం ద్వారా ఉద్యాన పంటల వైపు రైతులను మళ్లించేందుకు అవకాశం ఏర్పడుతుందని కొందరు రైతులు చెబుతున్నారు.

రైతుకు రూ.20 వేలు రాయితీ

ఐ.వెంకట్రావు, ఉద్యాన శాఖాధికారి, పల్నాడు జిల్లా.



మల్చింగ్ విధానంలో పంటల సాగు ద్వారా మొక్క చుట్టూ తేమ ఆవిరి కాకుండా వేరు వ్యవస్థను కాపాడుతుంది. కలుపు మొక్కలు రాకుండా చేయడంతో పాటు 30 నుండి 40 శాతం సాగు నీరు ఆదా అవుతుంది. సూర్యరశ్మి చేరకపోవడంతో కలుపు మొక్కలు నివారించబడతాయి. మల్చింగ్ సాగులో ఉన్న పొలంలో వర్షం కురిసినపుడు మల్చింగ్ షీట్ కారణంగా నేరుగా భూమిపై పడకపోవడంతో మట్టి కోతకు గురికాకుండా భూసారం పరిరక్షించబడుతుంది. నేలలో ఉష్ణోగ్రత నియంత్రించడంతో పాటు భూమి లోపల ఉన్న క్రిమి కీటకాలు, తెగుళ్లను నియంత్రిస్తుంది. మొక్కలకు పోషకాలు అందడంతో దిగుబడులు పెరుగుతాయి. ఈ పద్ధతిలో సాగు చేయడం ద్వారా ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగం తగ్గుతుంది. దీంతో రైతులకు పెట్టుబడి తగ్గి నాణ్యమైన దిగుబడులు లభిస్తాయి. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులు మల్చింగ్ షీట్ కోసం గ్రామ ఉద్యాన లేదా వ్యవసాయ సహాయకులను సంప్రదించాలి.

పెట్టుబడి తగ్గుతుంది

దారా రత్నం, కౌలురైతు, అన్నవరం, రొంపిచర్ల మండలం

ఉద్యాన పంటల రాయితీలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన లేక ముందుకు రావడం లేదు. 2.25 ఎకరాలలో బొప్పాయి సాగుకు రూ.20 వేలు వరకు ఖర్చయ్యాయి. బిందు సేద్యం, మల్చింగ్ పద్ధతుల ద్వారా సాగు చేస్తున్నాను. ఇది లాభసాటిగానే ఉంది. ఇటీవల గ్రామ ఉద్యాన అధికారులు మల్చింగ్ షీట్ రాయితీ విషయం చెప్పి వివరాలు నమోదు చేసుకున్నారు. మల్చింగ్ విధానంలో సాగు చేయడం ద్వారా కలుపు మొక్కలు రావడం లేదు. ఈ పద్ధతిలో ఎకరానికి రూ.10-15 వేల వరకు పెట్టుబడి అవుతుండగా సాధారణ సాగుకు రూ.20 వేలకు పైగా ఖర్చవుతుంది.

విద్యార్థులకు అదనపు సమయం కేటాయిద్దాం : యుటిఎఫ్

ప్రజాశక్తి - వినుకొండ : యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం స్థానిక ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా కోశాధికారి ఎం.రవిబాబు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయులు జి.నాగేంద్రుడు పతాకావిష్కరణ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ డివి.లింగయ్య, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఆర్.అజయ్ కుమార్, జిల్లా కోశాధికారి ఎం.రవిబాబు మాట్లాడుతూ విద్యా వ్యవస్థను కాపాడుకోవాలంటే యుటిఎఫ్ కార్యకర్తగా పాఠశాల సమయం ముగిసిన తర్వాతా విద్యార్థులకు అదనపు సమయాన్ని కేటాయించాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు పి.ఎ. జిలాని, ఇ.వెంకటరెడ్డి, బి.రామునాయక్, బి.ప్రకాష్‌రావు, సిహెచ్.తిరుపతిరెడ్డి, బి.భాస్కరరావు, జి.నాగేశ్వరరావు, జి.ప్రసాదు, సురేష్, రవికుమార్, రాజ్‌కుమార్, శ్రీనివాసరావు, మల్లికార్జునరావు, కోటేశ్వరరావు, గోవింద్ నాయక్, సుబ్బారావు, వెంకటేశ్వర్లు, సీతయ్య, వెంకటప్పయ్య పాల్గొన్నారు.



డొంక రోడ్డు ధ్వంసంపై రైతుల ఆగ్రహం

టిడిపి నాయకులతో కలిసి అదే రోడ్డుపై బైటాయించి నిరసన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ప్రజా ప్రతినిధులు, అధికారులు మాకు తెలుసునని, మా పొలంలో గుండా రోడ్డు వేస్తే ఊరుకునేది లేదంటూ పొలంలో వేసిన డొంక రోడ్డును ధ్వంసం చేయడాన్ని నిరసిస్తూ ఆదివారం టిడిపి ఆధ్వర్యంలో రైతులు నిరసన చేపట్టారు. ధ్వంసం చేసిన డొంక రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా నరసరావుపేట మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పులిమి రామిరెడ్డి మాట్లాడుతూ గతేడాది పాలపాడు గ్రామం నుండి అన్నవరం గ్రామం వరకు పొలాల్లో 3 కిలోమీటర్ల మేర చిన్న, సన్నకారు రైతులు పొలాలకు వెళ్లేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి డొంక రోడ్డు నిర్మాణం కోసం భూమి ఇచ్చారని చెప్పారు. దీంతోపాటు చందాలు వేసుకుని మార్గం ఏర్పాటు చేసుకున్నారన్నారు. కొన్నేళ్ల క్రితం ఉద్యోగ రీత్యా పాలపాడులో ఉన్న సమయంలో గ్రామంలో కొంత భూమిని కొనుగోలు చేసిన గుంటూరుకు రావిపాటి నాగేశ్వరరావు పొలంలో రోడ్డు నిర్మించగా ఇప్పటికే అనేక మార్లు రోడ్డు ధ్వంసం చేశారని, దీంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ధ్వంసం చేసిన రోడ్డును పున్ణ నిర్మిస్తే రైతులపై కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. డొంక రోడ్డు పూర్తి స్థాయిలో నిర్మిస్తే రైతులు పొలానికి ఎరువులు తీసుకువెళ్లడానికి, పంటలు ఇంటికి తెచ్చుకునేందుకు అన్ని విధాలుగా 2 గ్రామాలకు చెందిన 400 మంది రైతులకు ఉపయోగమన్నారు. దీనిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పరిష్కార మార్గం చూపాలని డిమాండ్ చేశారు.

నా పొలంలో అదనంగా తీసుకున్నారు

రావిపాటి నాగేశ్వరరావు

రోడ్డుకు తాను వ్యతిరేకం కాదని, అయితే తాను స్థానికంగా లేకపోవడాన్ని అదునుగా చూసుకుని 24 అడుగుల వెడల్పు గల డొంక రోడ్డులో ఇరువైపులా పొలం ఉన్న రైతులు సమానంగా భూమి ఇస్తే తన పొలం దగ్గర మాత్రం 12 అడుగులకు మించి అదనంగా తీసుకున్నారని రావిపాటి నాగేశ్వరరావు అన్నారు. దీనిపై ఆయన ప్రజాశక్తితో ఫోన్‌లో మాట్లాడారు. రహదారి వేయడంపై తాను రెవెన్యూ అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేశానన్నారు. తన అనుమతి లేకుండా, సమాచారం ఇవ్వకుండా తన పొలంలో అధిక భాగం రోడ్డు వేశారని చెప్పారు. తాను కొనుగోలు చేసిన భూమికి హద్దులు చూపి రోడ్డుకు ఇరువైపులా సమానంగా భూమి తీసుకుంటే తనకేమీ అభ్యంతరం లేదన్నారు.

గంజాయి గుబులు

- ఆందోళన కలిగిస్తున్న గంజాయి విక్రయాలు
- పెద్ద ఎత్తున పట్టుబడుతున్న నిందితులు
- నిందితుల్లో ఎక్కువ మంది మైనర్లు, విద్యార్థులు
- తీవ్ర ఆందోళనలో తల్లిదండ్రులు

ప్రజాశక్తి - తెనాలి

వయోభేదం లేదు.. యువకులు, విద్యార్థులు, మైనర్లు అన్న తేడా లేదు. తెనాలి పరిసర ప్రాంతంలో అన్ని వర్గాల వారిని గంజాయి మహమ్మారి పట్టిపీడిస్తోంది. యువతను పెడదారి పట్టిస్తుంది. గతంలో పరిస్తితి ఎలా ఉన్నా ప్రస్తుతం గంజాయి ముఠాను పోలీసులు జల్లెడ పడుతున్నారు. వరుసగా పెద్ద ఎత్తున గంజాయి, దాని విక్రేతలు పట్టుబడటం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశమైంది. పైగా ఇటీవల తెనాలి వచ్చిన జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఈగల్ టీం ఎస్పీ నగేష్ బాబు మాట్లాడుతూ జిల్లాలో 37 హాట్ స్పాట్ లను అంటే గంజాయి సేవించడానికి, విక్రయించడానికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించామని, వాటిలో తెనాలి ప్రాంతంలో ఏడు, ఎనిమిది కేంద్రాలు ఉన్నాయని చెప్పడం మరింత ఆందోళనకు గురి చేసే అంశం గా ఉంది. ఇటీవల వరుసగా మూడు రోజుల వ్యవధిలో పెద్ద ఎత్తున నిందితులు అరెస్టు కావడం, వారిలో మైనర్లు, బీటెక్ స్టూడెంట్స్ ఉండడం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే...

జిల్లా వ్యాప్తంగా 37 ప్రాంతాలను హాట్ స్పాట్లు గా గుర్తించామని, తెనాలి ప్రాంతంలో ఏడెనిమిది స్థావరాలు ఉన్నట్లు జిల్లా ఎస్పీ చెప్పడం కూడా విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన కలిగించే పరిణామం


ఇటీవల పట్టుబడిన గంజాయి నిందితులు

నెల 28న అంగలకుదురు శివారు ఐస్ ఫ్యాక్టరీ వద్ద నిమ్మ తోటలలో గంజాయి ముఠా ఉన్నట్లు సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు దాడి చేశారు. దాడిలో 13 మంది నిందితులను అరెస్టు చేసి వారి నుంచి 21 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సమక్షంలో నిందితుల వివరాలను, వారు పట్టుబడిన విధానం పోలీసులు వివరించారు. నిందితులలో నలుగురు మైనర్లు కూడా ఉన్నట్లు చెప్పారు. జల్సాలకు అలవాటు పడి తేలికగా డబ్బు సంపాదించే ందుకు గంజాయి విక్రయాన్ని మార్గంగా ఎంచుకున్నారు. ఒరిస్సా పరిసర ప్రాంతాలలో అతి తక్కువ ధరలకు కొనుగోలు చేసి, తెనాలి పరిసర ప్రాంతాలలో విక్రయిస్తున్నట్లు పోలీసులు చెప్పారు. ఈజీ మనీకి అలవాటు పడిన యువత మరింత మందిని ఆ దిశగా నడిపించేందుకు గంజాయికి బానిసలను చేస్తున్నారు. అలాగే గత నెల 31న తెనాలి రూరల్ సర్కిల్ పరిధిలోని కొల్లిపర పోలీసులు బొమ్మ వాని పాలెం మాల డొంక ప్రాంతంలో మరో 13 మందిని గంజాయి విక్రేతలను అరెస్టు చేశారు. వారి నుంచి 5.2 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు కేసులలోను పలువురు నిందితులు గతంలో రౌడీ షీటర్లు, పాత నేరస్తులు, సస్పెక్ట్ షీట్లు ఉన్నవారు. ఇదిలా ఉంటే వెంట వెంటనే పట్టుబడిన నిందితులలో నలుగురు మైనర్లు, ఇరువురు ఇంజనీరింగ్ విద్యార్థులు ఉండటం మరింత ఆందోళన కలిగించే అంశం. తెనాలి ప్రాంతంలో గత ఐదారు సంవత్సరాలుగా యదేచ్ఛగా గంజాయి విక్రయాలు కొనసాగడం, నిందితులను అదుపులోకి తీసుకోవడం సర్వసాధారణ మైంది. అయితే ప్రస్తుతం పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ఇటీవల తెనాలిలో ఓ కేసులో నిందితులు నలుగురిపై పోలీసులు నడివీధిలో లాఠీలతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఆ వీడియో సోషల్


పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

మీడియాలో వైరల్ కావడం, పోలీసుల తీరుపై ప్రజా సంఘాలు ధ్వజమెత్తడం, హైకోర్టు, సుప్రీంకోర్టులలో పోలీసులపై కేసులు నమోదు కావడం, ఎస్సీ కమిషన్ కు, మానవహక్కుల కమిషన్‌కు ఫిర్యాదు చేయడం పెద్ద దుమారమే రేపింది. అధికార పక్షం పోలీసులను సమర్థిస్తే, ప్రతిపక్ష పార్టీలు తీవ్ర విమర్శలు గుప్పించాయి. ఈ నేపథ్యంలో గంజాయి నిందితులపై పోలీసులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. గంజాయి విక్రేతలను పట్టుకునేందుకు పోలీసులు జల్లెడ పడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా37 ప్రాంతాలను హాట్ స్పాట్లు గా గుర్తించామని, తెనాలి ప్రాంతంలో ఏడు ఎనిమిది స్థావరాలు ఉన్నట్లు జిల్లా ఎస్పీ చెప్పడం కూడా విద్యార్థుల తల్లిదండ్రులలో ఆందోళన కలిగించే పరిణామం. అయితే గంజాయి విక్రయాలలో పదే పదే పట్టుబడుతున్న వారిపై పిడి యాక్ట్ ప్రయోగిస్తామని, నగర బహిష్కరణకు వెనుకాడేది లేదని పోలీసులు స్పష్టం చేస్తున్నారు. ఇదిలా ఉంటే విద్యార్థుల తల్లిదండ్రులలో కూడా తీవ్ర ఆందోళన నెలకొంది. విచ్చలవిడిగా సాగుతున్న గంజాయి విక్రయాలు ఏ పరిణామాలకు దారితీస్తాయోనన్న సందిగ్ధంలో ఉన్నారు. దీనిని పూర్తిస్థాయిలో కట్టడి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఘనంగా యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ (యుటిఎఫ్) 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక బ్రాడీపేటలోని సంఘం జిల్లా కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు కె.జోజయ్య యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా సహధ్యక్షులు జి.వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జోజయ్య మాట్లాడుతూ నిజాయితీకి, త్యాగానికి యుటిఎఫ్ ప్రతీక అన్నారు. సంఘాన్ని బలోపేతం చేసుకోవటం ద్వారానే సమస్యలు సులభంగా పరిష్కారం అవుతాయన్నారు. మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ సంస్కరణల రూపకల్పనలో అకడమిక్ అంశాలతో పాటు, ఉపాధ్యాయుల కృషి సమాజ భాగస్వామ్యంలో రావలసిన మార్పులపై దృష్టి పెట్టాలని అన్నారు. ప్రభుత్వ విద్యారంగానికి నష్టం కలిగే విధంగా సంస్కరణలు ఉండకూడదని ప్రభుత్వానికి హితవు పలికారు. ప్రస్తుత సంస్కరణలు విద్యారంగాన్ని తిరోగమనంలో నడిపిస్తున్నాయని, ఫలితంగా ప్రభుత్వ బడులు మూత పడే పరిస్థితి వస్తుందని చెప్పారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడంలో ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఒకే లక్ష్యంతో పనిచేయాలని కోరారు. యుటిఎఫ్ సీనియర్ నాయకులు జి.ప్రభుదాస్ చెన్నుపాటి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో సిపిఎస్ కన్వీనర్ సిహెచ్. ఆదినారాయణ, ఎండి.షకీలాబేగం, కె.రంగారావు, బి.ప్రసాదు ఆడిట్ కమిటీ సభ్యులు కె.ప్రేమ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ బి.ఆదిలక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి మంగళగిరి : యుటిఎఫ్ మంగళగిరి ప్రాంతీయ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం యుటిఎఫ్ 52వ ఆవిర్భావ దినోత్సవం నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విగ్రహం వద్దగల యుటిఎఫ్ స్తూపం వద్ద ఘనంగా నిర్వహించారు. యుటిఎఫ్ పతాకావిష్కరణ ను యుటిఎఫ్ మంగళగిరి ప్రాంతీయ శాఖల సీనియర్ నాయకులు డి. మాలకొండయ్య ఆవిష్కరించారు. కార్యక్ర మంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి ఆంజనేయులు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ అడివి శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు జి అచ్యుతరావు, తాతి రెడ్డి, సిహెచ్ రాధాకృష్ణ, మండల బాధ్యులు టి భాస్కర రావు, ఏ కోటేశ్వరరావు, యు ఏడుకొండలు, పుష్పావతి తదితరులు పాల్గొన్నారు.


జెండా ఆవిష్కరణలో పాల్గొన్న జోజయ్య, కెఎస్ లక్ష్మణరావు, ఇతర నాయకులు



మంగళగిరిలో యుటిఎఫ్ జెండా ఆవిష్కరిస్తున్న సీనియర్ నాయకులు డి.మాలకొండయ్య

ఆహార అలవాట్లతో గ్యాస్ట్రిక్ సమస్య దూరం

ప్రజాశక్తి-గుంటూరు

ప్రస్తుత రోజుల్లో గ్యాస్‌ట్రబుల్ సమస్య అందరికీ సర్వసాధరణం అయ్యిందని ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ డాక్టర్ పోసాని శ్రీనివాసరావు అన్నారు. అవగాహన ఆధ్వర్యంలో అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సభలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి లక్షణాన్ని గ్యాస్ట్రిక్ సమస్య అని అపోహ పడతారని, గ్యాస్ట్రిక్ లక్షణాలు ఇతర అనారోగ్య సమస్యల వల్ల కూడా కనబడతాయని అన్నారు. ఇది అకస్మాత్తుగా రాదని, గత కొద్ది రోజులుగా ఆ సూచనలు కనపడతా యన్నారు. గ్యాస్ ట్రబుల్‌కు సంబంధించిన మందులు అకారణంగా ఎక్కువగా వాడరాదని అలా వాడిన సందర్భాల్లో మలబద్దక సమస్య ఆలెత్తుతుందని చెప్పారు. సాధారణంగా భుజం నొప్పి, దవడ నొప్పి, కొంచెం తిన్నా కడుపు నిండినట్లుగా ఉండటం, వాంతులు, త్రేపులు రావటం లాంటి సమస్యలు గుర్తించిన వెంటనే గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్‌ను కలిసి చికిత్స తీసుకోవాలన్నారు. లివర్‌లో కొలెస్ట్రాల్ ఎక్కువ అయితే ఫ్యాటీ లివర్ సమస్య తలెత్తుతుందని కావున మనం తీసుకునే ఆహారంలో కొలెస్ట్రాల్ తక్కువగా ఉండేవిధంగా చూసుకోవాలన్నారు. గాల్‌బ్లాడర్‌లో రాళ్ల గురించి మాట్లాడుతూ మనం తీసుకునే ఆహారాన్ని జీర్ణం చేయడానికి సంబంధించిన ద్రవాలు ఇందులో ఉంటాయన్నారు. మనకు ఇబ్బంది లేనంతవరకు గ్లాల్‌బ్లాడర్‌లో రాళ్ల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదని, ఒకవేళ నొప్పి లాంటి సమస్య తలెత్తినప్పుడు గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్‌ను సంప్రదిస్తే వాటిని అధునాతన చికిత్స ద్వారా తొలగిస్తున్నారన్నారు. వయస్సు రీత్యా కూడా మలబద్ధక సమస్య వస్తుందని, ప్రేగులలో కదలికలు తగ్గడం దీనికి కారణమని, కావున తీసుకునే ఆహారంలో పీచుపదార్థం ఎక్కువగా ఉండే విధంగా చూసుకోవా



మాట్లాడుతున్న డాక్టర్ పోసాని శ్రీనివాసరావు

లన్నారు. పైల్స్ సమస్య గురించి తెలియజేస్తూ మలద్వారం వద్ద ఉబ్బుగా వచ్చి, నొప్పిలేకుండా మలంలో రక్తం పడుతుంటే దానిని పైల్స్ సమస్యగా గుర్తించి వెంటనే డాక్టర్ను సంప్రదించాలన్నారు. నొప్పి ఉండి రక్తం వస్తుంటే ఆ సమస్యను ఫిషర్ వ్యాధిగా గుర్తించాలన్నారు. అనంతరం డాక్టర్ పోసాని శ్రీనివాసరావును అవగాహన సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి టీవీ సాయిరాం కోఆర్డినేటర్‌గా వ్యవహరించగా. విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాదరావు, గాయత్రి బ్యాంక్ మేనేజర్ టి.సుబ్బారావు, జీవన సంధ్య అధ్యక్షుడు సిరసపల్లి కృష్ణారావు పాల్గొని ప్రసంగించారు.

కొల్లి శారదా మార్కెట్ షాపుల వేలం వాయిదా

ప్రజాశక్తి-గుంటూరు

కొల్లిశారదా హోల్‌సేల్ కూరగాయల మార్కెట్‌షాపులకు ఈనెల 12, 13, 14 తేదీల్లో నిర్వహించాల్సిన వేలం తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 12న గుంటూరులో గవర్నర్ పర్యటన, కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు 15వ తేదీ వరకు ఉన్నాయని, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది ఆయా కార్యక్రమాల్లో నిమగ్నమై ఉన్నందున వేలం వాయిదా వేసినట్లు తెలిఆపరు. త్వరలో వేలం నిర్వహణ తేదీలు తెలియచేస్తామన్నారు.


మాట్లాడుతున్న చిష్టి

లౌకిక, ప్రజాతంత్ర శక్తులు
మతోన్మాదంపై కలిసి పోరాడాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక పాతగుంటూరు సిఐటియు కార్యాలయంలో అవాజ్ రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎస్.కె.భాషా అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.చిష్టీ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మైనార్టీలపై జరుగుతున్న దాడులు, మతోన్మాద సంఘటనలు వివరిస్తూ రాబోయేకాలంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా విశాల ఐక్యవేదిక ద్వారా లౌకిక ప్రజాతంత్ర వాదులు అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు షేక్.రషీద్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆయూబ్, మునీర్, మహాభాషా తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాల్లోకి యువత అవసరం

మాజీ మంత్రి కె.జానారెడ్డి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రాజకీయాల్లో విలువలు పెరగాలంటే విద్యాధికులైన యువత రావాలని మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి అన్నారు. మాజీ ఎంపి యలమంచిలి శివాజీని పరామర్శించేందుకు ఆదివారం ఆయన గుంటూరు వచ్చారు. యలమంచిలి శివాజీని పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జానా రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో గుంటూరు జిల్లాకు ఇంచార్జి మంత్రిగా చేసి అభివద్ధి పనులను చేపట్టినట్టు తెలిపారు. రైతాంగ సమస్యలపై యలమంచిలి తో కలసి పనిచేశానని గుర్తుచేశారు. పార్లమెంట్ లో శివాజీ అనేక అంశాలపై చర్చించి రైతుల కోసం ఎన్నో పోరాటాలు చేశారన్నారు. ప్రకాశం జిల్లా టంగుటూరులో పొగాకు రైతులు పోరాటం చేసే సమయంలో 6 గురు రైతులు మరణించారని అప్పుడు రైతులకోసం ప్రత్యేకంగా ముఖ్యమంత్రి ఎన్టీఆర్ పొగాకు రైతులు కోసం కో అపరేటివ్ సంస్థను స్థాపించి వారికోసం చాలా పనులు చేసి సమస్యను పరిష్కరించామన్నారు. వ్యవసాయ శాఖ, తూనికలు కొలతలు మంత్రిగా చేస్తున్న కుందూరు పనిచేస్తున్న నా పదవులతో రైతులకు సహాయం చేశామన్నారు. 41 ఏళ్ల పాటు ఉమ్మడి రాష్ట్రంలో పనిచేశానని ప్రస్తుతం రాజకీయ విరమణ చేశామన్నారు. తెలుగు ప్రజలు వివిధ చారిత్రక కారణాలతో ఉమ్మడి రాష్ట్రంలో భౌగోళికంగా విడిపోయాం కానీ మానసికంగా తెలుగు ప్రజలు విడిపోలేదన్నారు. తెలుగు ప్రజలు ఆశయాలు దేశవ్యాప్తంగా కలసి కట్టుగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. గతంలో నాడు హైదరాబాద్ చేరుకోవాలంటే చాలా సమయం పట్టేది, అప్పుడు కష్ణా నది పై వాడపల్లి మీదగా బ్రిడ్జి నిర్మించి దగ్గర మార్గం ఏర్పాటు చేశామన్నారు. ఈవీఎం మిషన్లు తోఎన్నికల పై మాట్లాడుతూ ఒకప్పుడు బ్యాలెట్‌ల కన్నా ఈవిఎంలు బెటర్ అనుకున్నామని, ఇప్పుడు మళ్లీ బ్యాలెట్‌లే బెటర్ అని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. యలమంచిలి శివాజీ మాట్లాడుతూ గతంలో తాము ఇద్దరం కలిసి టిడిపిలో పనిచేశామన్నారు. అనేక శాఖలను జానా రెడ్డి సమర్ధవంతంగా పనిచేశారని అన్నారు. ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కూడా ఆయన వెంట ఉన్నారు.

వరిలో సాలు, బెంగాల్ నాటు పద్ధతితో అధిక లాభాలు



రైతులతో వ్యవసాయాధికారి నరసింహారావు



సాలు పద్ధతిలో వరినాట్లు వేస్తున్న మహిళా కూలీలు

ప్రజాశక్తి - కారంపూడి

వరిలో సాలు లేదా బెంగాల్ నాటు పద్ధతి ద్వారా వరి నాటుకుంటే అధిక దిగుబడితోపాటు అధిక లాభాలు సాధించవచ్చని మండల వ్యవసాయాధికారి పోట్లనరసింహారావు తెలిపారు. ఆదివారం మండలంలోని కాకానివారి పాలెం గ్రామంలోని పొలాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాగాణి వేసే రైతులతో ఆయన మాట్లాడుతూ ఈ సాలు, బెంగాల్ నాటు పద్ధతిలో 18-20 రోజుల వయస్సు నారును 2-3 మొక్కలను ఎటుచూసినా ఎనిమిది అంగుళాల దూరంలో సాలు పద్ధతిలో వరి నారును నాటడం, ఎటు చూసినా వరి సాల్లు కనిపిస్తాయని తెలిపారు. లేత నారు కావటం వల్ల ఎక్కువ పిలకలు వచ్చి నారు దుబ్బు బాగా చేస్తుందని, అన్నీ పిలకలకు కంకులు ఏర్పడతాయని, తద్వారా అధిక దిగుబడులను పొందవచ్చని తెలిపారు. ఈ గ్రామంలోనే కొందరు రైతులు రెండేళ్లుగా ఈ పద్ధతిని అవలంబిస్తున్నారని, వారికి 4-5 బస్తాలు అధిక దిగుబడి వచ్చిందని తెలియజేశారు. మొక్కల మధ్య సరిపడ దూరం ఉండటం వల్ల సరైన గాలి, వెలుతురు తగలడం వలన దోమపోట, తెగుళ్లుతక్కువగా ఆశిస్తాయని, పురుగు, ఎరువుల మందులు ఎక్కువగా వాడాల్సిన పని లేదని, పెట్టుబడి తగ్గుతుందని తెలిపారు. వరిలో ప్రకృతి వ్యవసాయం చేసే వారికి ఈ సాలు నాటు పద్ధతి ఎంతో అనువైనదని తెలిపారు. సాంప్రదాయ పద్ధతిలో కావాల్సిన నారు కంటే ఈ బెంగాల్ నాటు పద్ధతిలో తక్కువ నారు అవసరం ఉంటుందని, తక్కువ మంది కూలీల అవసరం ఉంటుందని, తద్వారా నాటుకు అయ్యే ఖర్చు కూడా తగ్గు తుందని తెలిపారు. ఈ సాలు నాటు పద్ధతి ద్వారా నాట్లు వేయటానికి కొంచెం శిక్షణ అవసరమని, పశ్చి మ బెంగాల్ నుండి చాలా మంది కూలీలు ఇక్కడికి వచ్చి మన గ్రామాల్లో సాలు నాట్లు వేస్తున్నారని, దీనిని బెంగాల్ నాటు అని కూడా పిలుస్తారని తెలిపారు. మండలంలోని అన్నీ గ్రామాల రైతులు ఈ సాలు నాటు పద్ధతిని పాటించి లబ్ది పొందాలని కోరారు. రైతులకు ఎటువంటి సందేహాలున్నా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.


దండా అక్కయ్య రాఘవమ్మ కళావేదిక ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం కాకాని గ్రామంలో నూతనంగా నిర్మించిన దండ అక్కయ్య రాఘవమ్మ కళా వేదికను ఆదివారం ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు హాజరై ప్రారం భించారు. వారు మాట్లాడుతూ దండా అక్కయ్య రాఘవమ్మ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు దండా సత్యనారాయణ, రేణుక వేదిక నిర్మించి కళలకు ప్రాణం పోయడం పట్ల అభినందించారు. ఈ వేదిక కళాకారులకు, విద్యార్థుల కు సాంస్కతిక, కళాత్మక కార్యక్రమాలకు వేదికగా ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలో సాంస్కతిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు. కళావేదిక ద్వారా భవిష్యత్తులో నిర్వహించబడే సాంస్కతిక కార్యక్రమాలపై గ్రామ పెద్దలు అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కళా వేదిక గ్రామంలో కళలు, సంస్కృతి, విద్యా కార్యక్రమాలకు కేంద్ర బిందువుగా నిలవాలన్నారు.

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి

అన్నదాత సుఖీభవ నిధుల విడుదలలో ఎంపీ, ఎమ్మెల్యే



మెగా చెక్కు ఆవిష్కరిస్తున్న ఎంపి శ్రీకృష్ణదేవరాయలు, ఎమ్మెల్యే అరవిందబాబు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రైతు సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. ఇటీవల అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులు విడుదల సందర్భంగా మండల కేంద్రం రొంపిచర్లలో ఆదివారం మండల పరిషత్ కార్యాలయం వద్ద నుండి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యాలయం వరకు 250 ట్రాక్టర్లతో టిడిపి నాయకులు, కార్యకర్తలు, రైతులు భారీ ర్యాలీ నిర్వహించారు. మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభా వేదికపై నియోజక వర్గ రైతులకు రూ.14.30కోట్ల అన్నదాత సఖీభవ మెగా చెక్కును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంపి లావు శ్రీకష్ణ దేవరాయలు మాట్లాడుతూ పల్నాడు జిల్లా వ్యాప్తంగా అన్నదాత సఖీభవ పథకం ద్వారా 2.40లక్షల మంది రైతులకు రూ.167.97 కోట్లు రైతుల ఖాతాలకు డిబిటి విధానంలో జమ అయ్యాయన్నారు. ఎన్నో కష్టనష్టాలను తట్టుకుని పంటలు సాగు చేస్తున్న రైతులకు ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులు కలిపి తొలి విడతగా రూ.7వేలు ఇస్తున్నట్లు తెలిపారు. అన్నదాత సఖీభవ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులు అధిక దిగుబడులు సాధించాలని మితి మీరిన ఎరువులు, పురుగు మందులు వినియోగించవద్దనీ, అనవసర నీటి వాడకాన్ని తగ్గించాలని అన్నారు. అధిక ఎరువుల వాడకం వల్ల భూమి సారవంతం తగ్గిపోయి దిగుబడి తగ్గుతుందన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ వ్యవసాయం, రైతులు దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకన్నారు. రైతు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం అన్నదాత సఖీభవ పథకంతో పాటు, వ్యవసాయ రంగంలో సాంకేతికత, ఆధునీకరణ, మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు. రైతులు ప్రకతి వ్యవసాయం వైపు దృష్టి సారిం చాలని సమయం, మందుల ఆదా కోసం డ్రోన్ల ద్వారా పిచికారి చేసు కోవా లని సూచించారు. నియోజకవర్గంలో రైతులు బృందంగా వస్తే రాయితీపై డ్రోన్లను పంపిణీ చేస్తామన్నారు. అన్నదాత సఖీభవ పథకం రైతుల ఆర్థిక భద్రత ను బలోపేతం చేస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగు పరుస్తుందని తెలిపారు. నరసరావుపేట నియో జకవర్గంలో 20,425 మంది రైతులు లబ్ధి పొందగా రొంపి చర్ల మండలంలో 10,039 మంది రైతులు లబ్ది పొందారని చెప్పారు. నిధులు రైతులకు వ్యవసాయ ఖర్చులు, విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు వినియోగించుకోవాలని సూచించారు. నాయకులు కొల్లి బ్రహ్మయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రైతులకు ఆధునిక వ్యవసాయంపై దృష్టి సారి స్తున్నారని రాయితీపై, వ్యవసాయ యంత్ర పరికరాలు, డ్రోన్లు, విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారని ధరల స్థిరీక రణకు కృషి చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో నరసరావుపేట, రొంపిచర్ల మండలాల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్లు పూనాటి శ్రీనివాసరావు, మొండి తోకరాణి రామారావు, రొంపిచర్ల మండల టిడిపి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, నాయకులు చల్లా సుబ్బారావు, పచ్చవ కోటేశ్వరరావు, పులుకూరి జగ్గయ్య మండల నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను విడుదల చేస్తున్న శ్రీశ్రీకళావేదిక సంస్థ సభ్యులు

'తెలుగుతేజం' కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

తెలుగు దినోత్సవ సందర్భంగా ఆగస్టు 31న పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో జరిగే తెలుగు తేజం కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం శ్రీశ్రీ కళా వేదిక సంస్థ సిఇఓ కత్తిమండ ప్రతాప్ 36 ప్రపంచ రికార్డులు సాధించిన డాక్టర్ సాంబేలు శాంతి బాయిని తమ సంస్థకు జాతీయ గౌరవ మహిళ అధ్యక్షురాలిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. విద్య, సేవ, సాహిత్య, కళారంగాల్లో ప్రతిభ కలిగిన డాక్టర్ సాంబేలు శాంతిబాయిని కళావేదిక గౌరవ అధ్యక్షురాలిగా నియమించటం సంతోష మని వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ సభ్యులు ఆనంద హర్షాతిరేకాలు తెలియజేశారు. కార్యక్రమంలో నర్సిపల్లి హారిక, ఈశ్వరి భూషణం, లలిత, పార్థసారథి, బాలార్జున, సుశీల పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న డిఎస్‌పి హనుమంతరావు

లక్కరాజు గార్లపాడులో కార్డెన్ సెర్చ్

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వినాయక చవితి పండుగ సందర్భంగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి డిఎస్పీ ఎం.హనుమంతరావు హెచ్చరించారు. వినాయక చవితిని పురస్కరించుకుని సమస్యాత్మక గ్రామాల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడులో డిఎస్పీ హనుమంతురావు ఆధ్వర్యంలో పోలీసులు కార్డెన్‌సెర్చ్ ఆదివారం తెల్లవారుజామున నిర్వహించారు. గ్రామాన్ని చుట్టుముట్టిన పోలీసులు అనుమానితుల ఇళ్లల్లో సోదాలు చేశారు. పశువుల పాకలు, గడ్డి వాముల్లో తనిఖీలు చేసి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ముడు గొడ్డల్లు, ఒక బరిసను స్వాధీనం చేసుకున్నారు. సరైన పత్రాలు లేని 35ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలను సీజ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ సిఐ నాగమల్లే శ్వరావు, రూరల్ సిఐ సుబ్బారావు, పెదకూరపాడు సిఐ సురేష్, సర్కిల్ సిఐ కిరణ్‌కుమార్ సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు ఏఎస్‌ఐలు హెడ్ కానిస్టేబుల్స్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో పారిశుధ్య లోపం : వైసిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని ప్రధాన వీధులు పరిశుభ్రంగా ఉన్నాయని వైసిపి పల్నాడు జిల్లా కార్యనిర్వాహక అధ్య క్షులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆరోపించారు. గుడ్‌మార్నింగ్ నరసరావుపేట కార్యక్రమంలో భాగంగా ఆదివారం డాక్టర్ గోపిరెడ్డి పట్టణంలోని వరవకట్ట, డాక్టర్ కోడెల శివప్రసాదరావు జిల్లా క్రీడా ప్రాంగణాన్ని సందర్శించారు. డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ వరవకట్ట సెంటర్‌లోని న్యూ ఆంధ్ర స్కూల్ వెనక వైపు పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందన్నారు. 15రోజులుగా ఇక్కడ మున్సిపల్ సిబ్బంది చెత్త తీయకపోవడంతో రోడ్లు డంపింగ్‌యార్డ్‌ను తలపిస్తున్నాయన్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వీధులలో చెత్తను తొలగించి పారి శుధ్యాన్ని మెరుగుపరచాలన్నారు. రాత్రి పూట స్టేడియంలో లైట్లు వెలగడం లేదని, స్టేడియం చీకటి మయంగా మారి అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందన్నారు. స్టేడియంలో మరుగుదొడ్లు అధ్వానంగా ఉన్నాయని స్విమ్మింగ్‌పూల్ అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.



పురుగుమందుల దుకాణంలో మందులను పరిశీలిస్తున్న ఏవో

పురుగుమందు దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని కొండముట్ల, ఈపూరు గ్రామాలలో ఉన్న పురుగుమందుల దుకాణాలలో రామినేని రామారావు ఆదివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. బయో ప్రొడక్ట్స్ నిర్మూలనే లక్ష్యంగా ప్రతి దుకాణంలో పురుగుమందులను క్షుణ్ణంగా పరిశీలించినట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వరి సాగుకు 1200 ఎకరాలకు నారుమడులు పోసారని వాటిలో బిపిటి 5204, కేఎన్‌ఎమ్ 1638, జేజిఎల్ 384 రకాలు వరి సాగుకు సిద్ధంగా ఉందన్నారు. రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు లైసెన్స్ ఉన్న డీలర్ వద్ద మాత్రమే కొనుగోలు చేసి బిల్లులు తీసుకోవాలని సూచించారు.



వైద్య శిబిరం ప్రారంభిస్తున్న సూర్యనారాయణ

400 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి - నాదెండ్ల

మండల కేంద్రమైన నాదెండ్ల గ్రామంలో శ్రీగంగా పార్వతి సమేత మూలస్థానేశ్వర స్వామి కల్యాణ మండ పంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని నరసరావుపేటకు చెందిన సీనియర్ వైద్యుడు డాక్టర్ పువ్వాడ సూర్యనారాయణ ప్రారంభించారు. నాదెండ్లకు చెందిన నెఫ్రాలజిస్ట్ డాక్టర్ నల్లమోతు ప్రవీణ్, ఆయన సతీమణి న్యూరాలజిస్ట్ డాక్టర్ మెడ బలిమి సౌమ్య సుమారు 400 మంది రోగులను పరీక్షించారు. వారికి అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో నాదెండ్ల సొసైటీ అధ్యక్షుడు నల్లమోతు హరిబాబు, మార్కెట్‌యార్డ్ మాజీ ఛైర్మన్ నెల్లూరి సదాశివరావు, టీడీపీ నేతలు వేములపల్లి భుజంగరావు, వేములపల్లి వెంకటేశ్వరరావు, రామచంద్రరావు పాల్గొన్నారు.



అంత్యక్రియలు నిర్వహిస్తున్న మన సేవా సమితి సభ్యులు

అనాథ మృతదేహానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - వినుకొండ

మానవ సేవాసమితి సభ్యులు ఆదివారం అనాథ మృత దేహానికి అంతక్రియలు నిర్వహించి మానవత్వాన్ని చాటు కున్నారు. స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పివి సురేష్ బాబు సిహెచ్. భవానిశంకర్ మాట్లాడుతూ పట్ట ణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద గుర్తు తెలియని వృద్ధుడు రెండు రోజుల కిందట మృతి చెందాడు. సమా చారం తెలుసుకున్న వినుకొండ పోలీసులు మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో ఉంచి అతని ఆచూకీ కోసం ప్రయత్నించారు. సమాచారం తెలుసుకున్న మానవ సేవా సమితి సభ్యులు ఆసుపత్రికి వెళ్లి మార్చురీలో ఉన్న మృతదేహానికి స్మశాన వాటికలో స్వయంగా అంతక్రియలు చేసినట్లు తెలిపారు. అధ్యక్షులు పివి సురేష్ బాబు ప్రధాన కార్యదర్శి చామర్తి భవానీశంకర్, సభ్యులు అంజి మస్తానవలిజాబీర్ సర్కార్ పాల్గొన్నారు.

పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా గాదె పిచ్చిరెడ్డి నియామకం

ప్రజాశక్తి - మంగళగిరి



మంగళగిరి నియోజక వర్గం లో పలు ప్రాథమిక వ్యవ సాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్)కు పాలక వర్గాలను నియమిస్తూ ప్రభు త్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. మంగళ గిరి పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా గాదె పిచ్చిరెడ్డి, సభ్యులుగా వాసా వేణు కుమార్, అందే శివశంకరరావు, నూతక్కి పీఏసీఎస్ ఛైర్ పర్సన్‌గా వల్లూరు వెంకటేశ్వరరావు, సభ్యులుగా ఈమని రామ్మో హనరెడ్డి, ఎం.కోటేశ్వరరావు, పెనుమాక పీఏసీఎస్ ఛైర్‌పర్సన్‌గా కళ్లం శివగోవిందరెడ్డి, సభ్యులుగా ఎన్ సాంబ శివరావు, ఎస్.రమ, యర్రబాలెం పీఏసీఎస్ ఛైర్ పర్సన్‌గా బత్తినేని అంజయ్య, సభ్యులుగా ఎ. శ్రీని వాస రావు, డి. శివశంకరరావు, కురగల్లు పీఏసీఎస్ ఛైర్ పర్సన్‌గా శీలం గోపినాథ్, సభ్యులుగా టీ కష్ణారావు, జీ. కోటేశ్వరరావు నియమితులయ్యారు.




అన్నదానం చేస్తున్న శ్యామసుందర్‌రావు కుటుంబ సభ్యులు

చీరల పంపిణీ... అన్నదానం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి ఇందిరానగర్‌లో సిపిఐ సీనియర్ నాయకులు స్వర్గీయ వుడతా శ్యామసుందరరావు వర్ధంతి ని పురస్కరించుకొని టీడీపీ శాశ్వతసభ్యులు వుడతా శ్రీనివాసరావు (బీరువాల శీను) అండ్ బ్రదర్స్ ఆధ్వర్యం లో ఆదివారం మహిళలకు చీరలు పంపిణీ, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. స్వర్గీయ శ్యామసుందరరావు చిత్ర పటానికి వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఐ నియోజక వర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య మాట్లాడుతూ తల్లిదండ్రులు గతించిన తర్వాత వారిని మరిచి పోతున్న తరుణంలో శ్యామసుందరరావు పేరు మీద ఆయన కుమారులు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినంద నీయమన్నారు. సీపీఐ నియోజకవర్గ, పట్టణ కార్యదర్శులు చిన్ని తిరుపతయ్య, అన్నవరపు ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, వివిధ పార్టీ ల నాయకులు అన్నం నాగబాబు, కంచర్ల కాశయ్య, జొన్నాదుల రామాంజనేయులు, పాల్గొన్నారు.



ప్రజ్ఞాచారికి సత్కారం

ప్రజాశక్తి - తెనాలి

ఆర్ట్ ఫౌండేషన్, త్రివర్ణ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో ఆదివారం అమరావతి బుక్ఫెస్టివల్ కాంప్లెక్స్‌లో పంచమ జాతీయ కవితా ఉత్సవాలలో భాగంగా నిర్వ హించిన శతాధికకవి సమ్మేళనంలోరూరల్ గ్రామం కొలక లూరుకు చెందిన సాహితీరత్న డాక్టర్ నూతక్కి పూర్ణ ప్రజ్ఞాచారి పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవంపై నిర్వ హించిన కవి సమ్మేళనంలో డాక్టర్ పూర్ణప్రజ్ఞాచారి 'స్వాతంత్ర్యం' శీర్షికన పద్య పఠనం చేసి, సభికుల ప్రశం సలు పొందారు. ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, మాజీ తెలుగు భాషా సంఘం అధ్యక్షులు పొట్లూరు హరి కృష్ణ, గోళ్ళ నారాయణ, బెల్లంకొండ విజయలక్ష్మి, లహరి మహేందర్, చిన్నాదేవి తనను సత్కరించినట్లు ప్రజ్ఞాచారి తెలిపారు.

చూపరులకు కనువిందు చేస్తోన్న వరి పైరు

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఇటీవల కురిసిన అకాల వర్షాలకు కొందరు రైతులు తీవ్రంగా నష్టపోగా మరి కొందరికి లాభం చేకూరింది. చేల లో నీరు నిలిచిపోవడంతో విత్తనాలు చల్లిన రైతుల విత్త నాలు కుళ్ళిపోయాయి. మొలకెత్తిన నారుమడులకు ఈ వర్షా లు ఎంతో మేలు చేశాయి. ప్రస్తుతం వాతావరణం సహక రించటం సకాలంలో సాగునీరు అందడంతో డెల్టా ప్రాంతం లోని వరి పైరు ఆవనిపై పచ్చటి తివాచీ పరిచినట్లు చూపరులకు కనువిందు చేస్తోంది. మండల వ్యవసాయాధి కారి ఆర్.విజయబాబు తెలిపిన వివరాల ప్రకారం నాణ్య మైన విత్తన ఎంపికతో పాటు పంట చీడపీడల బారిన పడ కుండా సమర్థవంతమైన సస్యరక్షణ చర్యలు చేపడితే ఆరోగ్య వంతమైన దిగుబడి పొందవచ్చునని తెలిపారు. సకాలంలో నీటి యాజమాన్యం చేపట్టడంతో పాటు వివిధ దశల్లో అవ సరమైన సహజ ఎరువులు, పైరు ఎదుగుదలను బట్టి రసా యనిక ఎరువులు వాడాలన్నారు. ప్రస్తుతం మం డల పరిధి లోని రైతులు వ్యవసాయ పనులలో బిజీబిజీగా ఉన్నారు. కలుపు నివారణతో పాటు సకాలంలో ఎరువులు అందించే కార్యక్రమంలో నిమగ్నమై ఉన్నారు. మండల పరిధిలో 22వేల ఎకరాల మాగాణి భూములుండగా దాదాపు 20వేల



కనువిందు చేస్తోన్న వరిపైరు

ఎకరాలలో ఎద పద్ధతిన విత్తనాలు చెల్లి సాగు చేస్తున్నారు. రెండు వేల ఎకరాలలో నారుమడులు వేశారు. వివిధ దశల్లో ఉన్న పైరు ప్రస్తుతం వాతావరణం సహకరించటంతో ఏపు గా పెరుగుతోంది. డ్యాంలు నిండడంతో సాగునీటి సమస్య ఉండదు. పంట చేతికి వచ్చేనాటికి వాతావరణం అనుకూ లిస్తే దిగుబడి ఆశించిన మేర ఉండవచ్చని వ్యవసాయ శాఖాధికారులు రైతులు అంచనా వేస్తున్నారు. వాతావరణం అనుకూలించి అన్నదాత కష్టానికి ఫలితం లభిస్తుందని ఆశిద్దాం.

వికలాంగులకు మంత్రి పెమ్మసాని వీల్‌చైర్స్ అందజేత



ప్రత్యేక వీల్ చైర్లను అందజేస్తున్న మంత్రి చంద్రశేఖర్

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆటలలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి పేరు తీసుకురావాలనీ, మీకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర గ్రామీణాభివృద్ధి టెలికమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. స్థానిక సిసిఎల్ కాఫీ ఫ్యాక్టరీ సౌజన్యంతో గుంటూరు పరిసర ప్రాంతానికి చెందిన 15మంది దివ్యాంగ ఆటగాళ్లకు ఆటలు ఆడేందుకు వీలుగా ప్రత్యేకమైన వీల్‌చైర్స్‌ను ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 15 మంది వివిధ క్రీడల ఆటగాళ్లలో నలుగురు జాతీయస్థాయి ఆటగాళ్లు ఉన్నారని తెలిపారు. కాఫీ ఫ్యాక్టరీ యాజమాన్యం సేవలు కొనియాడుతూ రాష్ట్రానికి చెందిన తెలుగు వ్యక్తి ప్రపంచ స్థాయిలో కాఫీ సరఫరా చేసే సంస్థ ఏర్పాటు చేయ టం రాష్ట్రానికే గర్వకారణమన్నారు. కాఫీఫ్యాక్టరీ యండి చల్లా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ కార్పొరేట్ సామాజిక బాధ్యతతో సంబంధం లేకుండా దివ్యాంగులకు ఎల్లప్పుడూ సేవలు అందిస్తామన్నారు. భవిష్యత్తులోనూ వారి ప్రయా ణాలకు అయ్యే ఖర్చులు అందజేస్తూ వారికి అన్నివిధాల చేయూత నిస్తామన్నారు. కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజర్ బలరాం తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగరాష్ట్ర కార్యదర్శి గూడూరు వెంకటరావు మండల పార్టీ అధ్యక్షులు కేసంనేని శ్రీ అనిత గద్దె వాసు పాల్గొన్నారు.

ఆర్టీసీ సౌకర్యాలపై మంత్రి మనోహర్ పరిశీలన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్త్రీ శక్తి ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న ఉచిత బస్సు పథకాన్ని మహిళలు వినియోగించుకోవాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. ఆదివారం తెనాలి బస్ స్టేషన్‌లో సదుపాయాలను మంత్రి నాదెండ్ల పరిశీలించారు. ప్రయాణికులకు ఆఎష్టట్ణ కల్పిస్తున్న సదుపాయాలపై నేరుగా ప్రయాణికులను అడిగి తెలుసు కున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీల్లో ఒకటైన మహిళల ఉచిత బస్సు సౌకర్యంపై తెనాలి డిపోను సంద ర్శించినట్లు తెలిపారు. రాష్ట్రంలో 70 శాతం మంది మహిళ లకు లబ్దిపొందేలా ఆగస్ట్ 15నుంచి ప్రవేశపెట్ట నున్న ఉచితబస్సు పథకాన్ని మహిళలు వినియోగించు కోవా లని కోరారు. తెనాలి విజయవాడ మధ్యలో 17 బస్సులు, తెనాలి గుంటూరుకి 38బస్సు సర్వీసులు అందుబాటులో ఉన్నాయని, 27వేల మంది ప్రయాణికులు బస్సులో రాక



ప్రయాణికులతో మాట్లాడుతున్న మంత్రి నాదెండ్ల మనోహర్

పోకలు సాగిస్తున్నారని తెలిపారు. ప్రయాణికులకు మౌలిక సదు పాయాలు కల్పించే విధంగా తెనాలి ఆర్టీసీ ఆవరణలో ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదే శించారు. ప్రత్యేకంగా రాత్రిపూట అదనపు కాంతి వచ్చే విధంగా ఫ్లెడ్‌లైట్లను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచిం చారు. బస్ స్టాండ్ పరిధిలో శాంతి భద్రతలపై ప్రత్యేక చర్యలు తీసుకోవలని పోలీసు అధికారులను ఆదేశించారు.

ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన సర్వే

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆర్థికంగా వెనుకబడిన పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన వారి ఆరోగ్య భద్రత కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం సర్వే ముమ్మరంగా సాగుతోంది. పేదరికం ఎక్కువగా ఉన్న మన దేశంలో అత్యవసర చికిత్స కోసం ఈ పథకం ఎంతో మేలు చేస్తుంది. ఆరోగ్యానికి సంబంధించిన అన్ని రంగాలకు వర్తిస్తుంది. వైద్య సదుపాయాలు పొందటం చికిత్స అనారోగ్య నిర్ధారణ పరీక్షలు ఆసుపత్రిలో ఇన్ పేషెం ట్‌గా చికిత్స పొందటం శస్త్ర చికిత్సతో బాటు వైద్య రంగానికి చెందిన అన్ని రకాల సేవలు పొందవచ్చు. ఐదు లక్షల వరకు ఉచిత ఆరోగ్య బీమా పొందవచ్చు. ప్రభుత్వ లేదా ప్రైవేట్ వైద్యశాలలో సేవలు పొందే అవకాశం ఉంది. 70 సంవత్స రాలు దాటిన వారికి 70 సంవత్సరాల లోపు వారికి విడివిడి గా అర్హతలు నిర్వహించారు. 70సంవత్సరాలు దాటిన వారు ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా అందరూ ఈ పథకా నికి అర్హులే. 70 సంవత్సరాల లోపు ఏ వయసులో వారైనా ఆర్థిక స్తోమతలేని పేదవర్గాలకు చెందిన వారు (తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు) అర్హులు అయితే ప్రతి ఒక్కరు ఆధార్ లేదా రేషన్‌కార్డు ద్వారా ఈ కేవైసీ చేయించుకుని ఈ పథకంలో చేర వలసి ఉం టుంది. ఆరోగ్య శాఖ సిబ్బంది ఇంటింటికి తిరిగి ఈ కేవైసీ చేస్తున్నారు. కుటుంబంలో ఎంతమంది ఉన్నా ప్రతి ఒక్కరికి ఐదు లక్షలు బీమా వర్తిస్తుంది, ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకొని ఈ పథకంలో చేరవలసి ఉంటుంది.



డాక్టర్ షేక్ అబ్దుల్ ఇజాస్ రెహమాన్

దుగ్గిరాల పిహెచ్‌సి వైద్యాధికారి షేక్ అబ్దుల్ ఇజాస్ రెహమాన్ తెలిపిన వివ రాల ప్రకారం పిహెచ్‌సి పరిధిలో 12,937 మంది ఉండగా ఇప్పటికే 85శాతం అనగా 10955 మందికి ఈకేవైసీ చేయించినట్లు తెలిపారు. ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే చేస్తున్నారన్నారు. సర్వే త్వరలో పూర్తి అవుతుందని అర్హులైన ప్రతి ఒక్కరికి గుర్తింపు కార్డు అందజేస్తారన్నారు. ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఆరోగ్య భద్రత కోసం ఈ కార్డు కలిగి ఉండాలని తెలిపారు.



దీక్షల్లో కూర్చున్న ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

250వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు ఆదివారం నాటికి 25వ రోజు కు చేరుకున్నాయి. దీక్షలను సీఐటీయూ కార్యదర్శి వేముల దుర్గా రావు, కమిటీ సభ్యులు బురగ అంకయ్య, వై. సాంబశివరావు ప్రారంభించారు. దీక్షలలో వి.గంగాధర్, జి. వెంకటేశ్వర్లు, బి. సూర్యప్రకాష్, ఎస్.కె కాసిం, బి.నవనీతమ్మ కూర్చున్నారు. దుర్గారావు కే స్టీవెన్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు పాలక వర్గాలు నానబెడుతున్న సిమెంట్ ఫ్యాక్టరీ సమస్యను ప్రస్తుత ప్రభుత్వమైనా పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో తుపాకు ల నాగేశ్వరావు, ఎన్.సుబ్బారావు, బిదానయ్య, ఎండిఇస్మాయిల్, వై.రమాదేవి పాల్గొన్నారు.



ప్రభుత్వ డ్రైవర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రమేష్‌బాబు

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాహన డ్రైవర్ల కేంద్ర సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక ఎపి ఎన్‌జిఒ భవనంలో నిర్వహించారు. 13 జిల్లాల నుండి సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇప్పటి వరకూ కేంద్ర సంఘం అధ్యక్షులు గా పనిచేసిన సంసాని శ్రీనివాసరావుపై అనేక ఆరోపణలు రావటంతో, అవినీతి కార్యకలాపాలపై చర్చించి, ఆయనను అధ్యక్ష పదవి నుండి తొలగించి, రమేష్‌బాబును నూతన అధ్యక్షు లుగా ఎన్నుకుంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. సంసాని శ్రీనివాసరావుకు ప్రభుత్వం కల్పించిన ఓడి సదు పాయం రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ఈ సందర్భం గా నూతన అధ్యక్షులుగా నియమితులైన రమేష్‌బాబును ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్.షరీఫ్, నగర అధ్యక్షులు సూరి పాల్గొని అభి నం దించారు. కార్యక్రమంలో ఆలిండియా గవర్నమెంట్ డ్రైవర్ కాన్ఫెడరేషన జాతీయ అధ్యక్షులు వై. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన హామీలు అమలు చేయండి

ప్రజాశక్తి-గుంటూరు : ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.సాయిశ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తపేట మల్లయ్యలింగం భవన్ లో నిర్వహించిన ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల విస్తృత సమా వేశంలో ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే సకా లంలో డిఎలు చెల్లిస్తామని, మెరుగైన వేతన సవరణ చేస్తామని హామీలు ఇచ్చి, వాటిని ఇంత వరకూ పట్టించుకోలేదన్నారు. తక్ష ణమే 30శాతం ఐఆర్ ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్య దర్శి మల్లు రఘునాథరెడ్డి మాట్లాడుతూ బోధనేత పనుల నుంచి ఉపాధ్యాయుల్ని మినహాయించాలని, సిపిఎస్ రద్దు చేయాలని, తెలుగు మాధ్యమం కొనసాగించాలని కోరారు. ఎఐఎస్‌టిఫ్ జాతీ య ఆర్థిక కార్యదర్శి సిహెచ్.జోసఫ్ సుధీర్‌బాబు మాట్లా డుతూ డిఎస్సీ 2003 టీచర్లకు పాతపెన్షన్ విధానం ఇవ్వాలని డిమాం డ్ చేశారు. సమావేశానికి ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు డి.పెద బాబు అధ్యక్షత వహించగా, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి కె.కోటేశ్వర రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కె.సుబ్బారెడ్డి, నాయకులు ఎస్.రామచంద్రయ్య, మహబూబ్ సుబానీ, వి.ప్రసాదరావు, వివిధ జిల్లాల నాయకులు పాల్గొన్నారు.

నేడు హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

ప్రజాశక్తి-గుంటూరు

హర్‌ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా గుంటూరు నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మధ్యాహ్నం 3గంటలకు పోలీసుపెరేడ్ గ్రౌండ్ నుంచి శ్రీవెంక టేశ్వర విజ్ఞానమందిరం వరకు ప్రజాప్రతి నిధులు, జిల్లా అధికారులు, జిఎంసి ఉద్యోగులు, సచివాలయ కార్య దర్శులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో మెగా ర్యాలీ నిర్వహిస్తున్నట్లు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఆజాదీకా అమత్ మహోత్సవాల్లో భాగంగా ఈనెల 15 వరకు నగరపాలక సంస్థ ఆధ్వ ర్యంలో విద్యార్థులకు రంగోలి, వ్యాసరచన, వక్తృత్వం, పెయింటింగ్ పోటీలు నిర్వహిస్తామన్నారు.



ముందు జాగ్రత్తలతో పక్షవాతాన్ని నిరోధించవచ్చు

ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ పి.నటరాజ

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మధుమేహ బాధితులు రక్తంలో షుగర్ శాతంను, అధిక రక్తపోటును అదుపులో ఉంచుకోవడం ద్వారా ప్రమాదకర పక్షవాతం నిరోధించవచ్చునని ప్రముఖ న్యూరాలజిస్ట్, నటరాజ్ న్యూరో కేర్ వ్యవస్థాపకులు డాక్టర్ పి. నటరాజ అన్నారు. బ్రాడీపేటలోని ఎస్ హెచ్ ఓ సమావేశ మందిరంలో సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ హైపర్ టెన్షన్ డయాబెటిక్ క్లబ్ ,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా ప్రతి నెలా రెండవ ఆదివారం నిర్వహిస్తున్న స్పెషలిస్టుల ఉచిత వైద్య శిబిరములలో భాగంగా ఆదివారం ఉదయం నిర్వహించిన" మెదడు నరముల వ్యాధుల శాస్త్రీయ అవగాహన సభ-ఉచిత వైద్య శిబిరం"లో డాక్టర్ నటరాజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సభకు సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు డాక్టర్ టి. సేవ కుమార్అధ్యక్షత వహించారు. డాక్టర్ పి .నటరాజ ప్రసంగాన్ని కొనసాగిస్తూ మధుమేహం, అధిక రక్తపోటు బాధితులలో చాలామంది బీపీ , షుగర్లను నియంత్రణలో ఉంచుకోవడంలేదని అందువలనే పక్షవాతంకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక దీర్ఘకాల బాధితులు చాలామంది న్యూరోపతికి గురవుతున్నారు అన్నారు. ఇందులో రెండు రకాలు ఉన్నాయన్నారు. మొదటిది పెరిఫెరల్ న్యూరోపతి కాగా రెండోది ఆటనామిక్ న్యూరోపతి అన్నారు.న్యూరోపతిలో నాడీ కణాల దెబ్బతింటాయన్నారు. దీనివల్ల ముఖ్యంగా కాళ్లలో, పాదాలలో తిమ్మిర్లు, మొ ద్దుబారి పోవటం, మంటలు, చురుకులు వస్తాయన్నారు. ఇవి రాత్రిపూట ఎక్కువగా ఉంటాయన్నారు. అటనామిక్ న్యూరోపతిలో గుండె, , జీర్ణాశయం, మూత్రశయం తదితర అవయవాలు పనితీరులో మార్పునకు కారణం అవుతుందన్నారు దీనికి చికిత్స చేయడం అంత తేలిక కాదన్నారు. మధుమేహ బాధితుల్లో మతిమరపు, పార్కింసన్స్ వ్యాధిలుకూడా ఎక్కువగా గుర్తిస్తున్నామన్నారు. మధుమేహం, అధిక బిపి బాధితులు తొలి దశలోనే ఈ రెండు దీర్ఘకాల వ్యాధులను గుర్తించి వైద్యుని పర్యవేక్షణలో అదుపులో ఉంచుకోవడం ద్వారా మెదడు, నరముల సంబంధం వ్యాధులను చాలావరకు నియంత్రించ వచ్చునన్నారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ మెడికల్ క్యాంప్స్ చైర్మన్ టి .ధనుంజయ రెడ్డి, ఎస్ హెచ్ ఓ మేనేజర్ పి .నిర్మల రాణి తదితరులు పాల్గొన్నారు.

సామాజిక అంతరాల నిర్మూలన జరగాలి

మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



సామాజిక అంతరాల నశించాలని మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరం ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం అరండల్ పేట హెడ్ పోస్ట్ ఆఫీస్ లో ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసి యేషన్ వార్షిక సమావేశం జరిగింది. పోస్టల్ పబ్లిక్ రిలేషన్ ఇన్ స్పెక్టర్ టి. రాజు అధ్యక్షత వహించారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్ర పటానికి రిటైర్డ్ రైల్వే మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి.హెచ్.అంజయ్య పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ ఇటీవల లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓట్ల దొంగతనంపై చేస్తున్న విమర్శలపై ఎన్నికల కమిషన్ వివరణ ఇచ్చి ప్రజల సందేహాలను కూడా నివత్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు, ఓట్లు అత్యంత కీలకమైనవని, ఎన్నికల కమిషన్ పారదర్శకత పాటించే విధంగా పౌర సమాజం ఒత్తిడి తేవాలని ఆయన కోరారు. డాక్టర్ డి.సిహెచ్. అంజయ్య మాట్లాడుతూ సరళీకరణ విధానాలతో కేంద్ర ప్రభుత్వం పోస్టల్ ఉద్యోగాలను భర్తీ చేయకుండా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ విధానాన్ని తీసు కువచ్చిందని వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ లిటరేచర్ ఫౌండేషన్ అధ్యక్షులు బి.విల్సన్, హైకోర్టు న్యాయవాది సంజీవరెడ్డి మార్పుల, ఆల్ ఇండియా పోస్టల్ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ విజయవాడ సర్కిల్ కార్యదర్శి ఎం.రామచంద్రరావు, కె.రవి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పేదల అవసరాలపై సర్వే!

వేగంగా మార్గదర్శకుల ఎంపిక - బంగారు కుటుంబాలతో అనుసంధానం

ప్రజాశక్తితో జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖాధికారి శేషశ్రీ



ప్రభుత్వ, ప్రైవేటు, ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పి-4 సర్వేలో నిరుపేదలుగా గుర్తించిన వారిని ఆదుకునేందుకు మార్గదర్శకుల ఎంపిక వేగంగా జరుగుతుందని జిల్లా ముఖ్య ప్రణాళిక శాఖ అధికారి పి. శేషశ్రీ తెలిపారు. నిరుపేదలుగా ఎంపిక అయిన లక్షా 36 వేల బంగారు కుటుంబాలకు తక్షణం అవసరమైన సదుపాయాలపై సర్వే జరుగుతుందని వీరి అవసరాలకు తగ్గట్టుగా ఎంపిక చేసిన మార్గదర్శకులు వారు దత్తత తీసుకుంటారని ఆమె తెలిపారు. ఈనెల 15 నాటికి నిరుపేదల అవసరాల గుర్తింపు సర్వే పూర్తవుతుందని ఈనెల 19 నాటికి ఎంపిక చేసిన మార్గదర్శకులతో సంబంధిత బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా అనుసంధానం చేస్తారని తెలిపారు. ప్రజాశక్తి ప్రతినిధికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె పలు అంశాలు తెలియజేశారు.

అవసరాల గుర్తింపునకు సర్వే పూర్తయిందా?

జిల్లాలో మొత్తం లక్షా 36 వేల నిరుపేద కుటుంబాలను పి-4 ద్వారా చేయూతను అందించేందుకు గుర్తించాం. వీరికి దశల వారీగా మార్గదర్శకులతో తగిన సాయం, చేయూతను అందించేందుకు ప్రణాళికలు సిద్ధం అవుతున్నాయి. ఎంపిక అయిన బంగారు కుటుంబాలకు తక్షణ అవసరాలను గుర్తించేందుకు గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు సర్వే చేస్తున్నారు. మొత్తం 1,36,783 కుటుంబాల అవసరాలను గుర్తించేందుకు సర్వే చేపట్టారు. మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడివోలు ఆధ్వర్యంలో సచివాలయాల ఉద్యోగులు ఈ సర్వేను నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 1,18,416 వేల కుటుంబాల అవసరాలపై సర్వే జరిగింది. ఇంకా 18,367 కుటుంబాలకు సంబంధించి మంగళగిరి, పొన్నూరు, తెనాలి, గుంటూరు పట్టణాల్లో సర్వే కొంత జరగాల్సి ఉంది.

బంగారు కుటుంబాల వారు ఏమి కోరుకుంటున్నారు?

ఎక్కువ మంది నైపుణ్య శిక్షణ, ఆర్థిక సాయం, ఉన్నత విద్య, వైద్య సదుపాయాలు, కుటుంబ పోషణకు ఉపాధి అవకాశాలు, చదువుకున్న వారికి ఉద్యోగ అవకాశాలు కోరుతున్నట్టు సర్వేలో వెల్లడవుతోంది. ఇందుకు అనుగుణంగా ఎంపిక చేసిన మార్గదర్శకుల నుంచి బంగారు కుటుంబాలకు సాయం అందించేలా చర్యలు చేపడుతున్నాం. ఇందుకు సంబంధించి ఎంపిడివోలు, మునిసిపల్ కమిషనర్ల ఆధ్వర్యంలో మార్గదర్శకుల ఎంపిక జరుగుతోంది. ఈ ఏడాది ఏప్రిల్ 14న పొన్నేకల్లు గ్రామంలో సిఎం చంద్రబాబు నాయుడు పి-4 గ్రామ సభ నిర్వహించారు. 370 కుటుంబాల దత్తతకు పలువురు పారిశ్రామిక వేత్తలు, ధనికులు, వైద్యులను ఎంపిక చేశారు. వీరిలో కొంత మంది తరువాత విముఖత వ్యక్తం చేసినా పై డేటా సెంటర్ నిర్వహాకులు దాదాపు 110 కుటుంబాలను దత్తతకు ముందుకు వచ్చారు.

మార్గదర్శకులు ఎలా సాయం చేయాలి?

ప్రధానంగా చదువుకున్న నిరుద్యోగులకు ఉన్నత చదువులకు, నైపుణ్య శిక్షణ, వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించడం మార్గదర్శకులకు బాధ్యతగా ఉంచారు. అలాగే పేదలకు విద్య, వైద్య సదుపాయాలు, స్థానిక ఉపాధి అవకాశాలు కల్పించడం, ఆర్థికంగా చేయూతనివ్వడం, సమాజంలో నిలదొక్కుకోవడానికి అండగా నిలబడాలని మార్గదర్శకులకు అధికారులు సూచిస్తున్నారు.

మార్గదర్శకుల ఎంపికలో పర్యవేక్షణ ఎవరిది?

మార్గదర్శకుల ఎంపికలో 10 కుటుంబాల లోపు దత్తత తీసుకునే వారిని ఎంపిడివో, మునిసిపల్ కమిషనర్లు పర్యవేక్షణ ఉంటుంది. 10నుంచి 100 కుటుంబాల లోపు అయితే జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో మార్గదర్శకుల ఎంపిక చేస్తారు. 100 కుటుంబాలకు పైగా ఎంపిక చేసే వారిని రాష్ట్ర అధికారుల పర్యవేక్షణలో మార్గదర్శుకుల ఎంపిక జరుగుతోంది.

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి





పోటీల్లో పాల్గొన్న బాలలు

చిత్రలేఖనం పోటీల్లో బాల,బాలికల సందడి

విజ్ఞానం ఉన్నచోటే ఉన్నత శిఖరాలు - అమరావతి ఐకాన్‌లో నిర్వహించిన సభలో వక్తలు

ప్రజాశక్తి- తాడేపల్లి

బాల బాలికలు విజ్ఞాన సమపార్జన ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించ వచ్చునని పలువురు వక్తలు పేర్కొన్నారు. మంగళగిరి - తాడేపల్లి బాలోత్సవం మరియు రోటరీ క్లబ్ తాడేపల్లి, అమరావతి ఐకాన్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అమరావతి ఐకాన్‌లో నిర్వహించిన చిత్రలేఖనం పోటీలకు బాలబాలికలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. వారితో పాటు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా అదే రీతిన వారికి తోడుగా నిలిచారు. ఐకాన్ లోని సిడిబ్లాక్ మొత్తం పిల్లల సందడి నెలకొంది. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభకు ఎంటిఎంసి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి జి సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ తమకు నచ్చిన రంగాలను ఎన్నుకుని చదువులో రాణించి తాము అనుకున్న లక్ష్యాలను సాధించాలని విద్యార్థినీ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. పాఠ్యాంశాలకు సంబంధించిన పుస్తకాలు కాకుండా చరిత్రకు సంబంధించిన పుస్తకాలు కూడా విద్యార్థులు చదవడం అలవాటు చేసుకోవాలని కోరారు. దీనివల్ల గత చరిత్రకు సంబంధించి అనేక విషయాలు మనకు బోధపడతాయని వివరించారు.



సభలో మాట్లాడుతున్న పిన్నమనేని బాలకృష్ణ

సామాజిక స్పృహ, సమాజ సేవ గురించి కూడా చిన్నతనం నుండి కలిగి ఉండాలని చెప్పారు. చంద్రమండలం మీదకి వెళ్లి వచ్చిన, రోదసీలో ప్రయాణించిన, అవన్నీ సైన్స్ గొప్పతనమేనని వెల్లడించారు. పోటీల్లో పాల్గొన్న పిల్లలందరూ గెలిచినట్లుగానే భావించాలని కోరారు. టీవీలు, సెల్ ఫోన్‌లకు ఎడిట్ కాకుండా పిల్లలను తల్లిదండ్రులు చూడవలసిన బాధ్యత ఉందని నొక్కి చెప్పారు. ఏంటి ఎంసి బాలోత్సవం ఆధ్వర్యంలో డిసెంబర్‌లో పెద్ద ఎత్తున జరిగే బాలోత్సవంలో పిల్లలందరూ పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు చూడాలని కోరారు. రోటరీ క్లబ్ తాడేపల్లి చేస్తున్న సేవలను వివరించారు. చిత్రలేఖనం పోటీలు జయప్రదానికి కృషిచేసిన అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం విజేతలకు బహుమతులు, కన్సోలేషన్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన కేంద్రాల రాష్ట్ర కన్వీనర్ పిన్నమనేని మురళీకృష్ణ, అమరావతి ఐకాన్ ఓనర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అలహరి శివ సతీష్ కుమార్ ఎంటిఎంసీ బాలోత్సవం ఉపాధ్యక్షులు జి.ఎస్.ఆర్ మోహన్ రావు, రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు చెట్టి రామకృష్ణ, కార్యదర్శి జెట్టి శ్రావణి, ట్రైనర్ చంద్ర ఓబులారెడ్డి, పి విజయ, క్షితిజ, మనోహర్ రెడ్డి, ముఖేష్, ఆర్ నాగరాజు, డి విజయభాస్కర్ రెడ్డి, బిట్ర రామారావు, జి అంజిరెడ్డి, ఫిరోజ్ ఖాన్, ఫోరంపర్ ఆర్టిస్ట్ ప్రతినిధులు, ఎంబీవీకే బాధ్యులు పాల్గొన్నారు.